నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 19, ఏప్రిల్ 2026 16 పేజీలు





# దిగొచ్చిన ప్రభుత్వం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : ఉమ్మడి నల్గొండ జిల్లాలో సంవత్సరాలుగా కొనసాగుతున్న ధాన్యం బకాయిల సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 201920 నుంచి 202324 వరకు రైస్ మిల్లర్లకు చెల్లించాల్సిన సుమారు రూ.600 కోట్ల బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో జిల్లాలో వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో కొత్త ఊపు కనిపిస్తోంది. ధాన్యం కొనుగోళ్లలో కీలక పాత్ర పోషిస్తున్న రైస్ మిల్లర్లతో ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన చర్చలు ఫలప్రదంగా మారాయి. ముఖ్యంగా డిఫాల్ట్‌గా గుర్తించిన సుమారు 60 మిల్లర్లపై ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తూ నోటీసులు జారీ చేయగా, వారు కూడా పెండింగ్ బకాయిల క్లియరెన్స్‌కు ముందుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

- బకాయిల చెల్లింపులకు కసరత్తు ముమ్మరం
- ఫలించిన మిల్లర్ల చర్చలు.. డిఫాల్ట్ మిల్లర్లకు జలక్
- 600 కోట్ల బకాయిలకు విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- ధాన్యం దిగుమతికి అంగీకరించిన మిల్లులు
- ఊపందుకొనున్న దాన్యం కొనుగోలు

2లో

### ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు

# రంగం సిద్ధం

**మే నెలలో ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం..**

**ఓటర్ల జాబితా ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన ఎన్నికల కమీషన్.. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 73 మండలాల్లో జడ్పిటిసీ, 766 స్థానాలకు ఎన్నికల నిర్వహణకు కసరత్తు**

2లో

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : తెలంగాణలో గ్రామీణ రాజకీయాలకు కీలకంగా భావించే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంది. మే నెలలో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలపడంతో ఎన్నికల యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధమవుతోంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన తొలి దశ చర్యలుగా ఓటర్ల జాబితా సవరణ, నవీకరణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 23లోపు ముసాయిదా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించడంతో గ్రామ పంచాయతీలు, మండల కార్యాలయాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్త ఓటర్ల నమోదు, చేర్పులు, తొలగింపులు, సవరణలు చేపట్టేందుకు బూత్ స్థాయి అధికారులను రంగంలోకి దించారు.



### భూదానోద్యమ స్ఫూర్తి

# చిరస్థాయిగా నిలవాలి

**టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

భూదాన్ పోచంపల్లి, ప్రభాతవార్త: భూదానంతో ప్రపంచ పటంలో పోచంపల్లికి అరుదైన గౌరవం లభించిందని అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు, శనివారం మున్సిపల్ కేంద్రంలోని భూదా నోద్యమం 75వ వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రథమ భూదాత వెదిరే రామచంద్రారెడ్డి విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



2లో

### సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

# విజిలెన్స్ తనిఖీలు



2లో

బీబీనగర్, ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శనివారం విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఉదయం నుంచి కార్యాలయంలోకి ప్రవేశించి అధికారులు తనిఖీలు చేపట్టారు. కీలక దస్త్రాలు, రిజిస్టర్ లను తనిఖీ చేశారు. భూ క్రయ విక్రయాలపై జరిగిన డాక్యుమెంట్లను పరిశీలన జరిపారు.

# కొండెక్కిన కొబ్బరి బోండా ధరలు

**అందుబాటులో లేని శీతల పానీయాల ధరలు**

**సామాన్యులపై ధరల పిడుగు**

**ఎండ తీవ్రతతో ధరలు మరింత పెరిగే అవకాశం**

**చలివేంద్రాలు ప్రారంభం**

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం 9 గంటలు కాగానే సూర్యుడు సుర్రుమంటున్నాడు. మండుతున్న ఎండలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. ఎండ తీవ్రతకు దాహాన్ని తీర్చుకునేందుకు శీతల పానీయాల సేవించక తప్పడం లేదు. చల్లటి నీళ్లతో పాటు చల్లని శీతల పానీయాలైన వివిధ రకాల జ్యూస్ తాగుతున్నారు. ఉపశమనం పొందుతున్నారు. కానీ శీతల పానీయాల ధరలు సామాన్యులకు అందుబాటులో లేవు. తప్పని పరిస్థితుల్లో తాగక తప్పడం లేదు. కొబ్బరి నీళ్లు తాగాలని, వేసవిలో ఆరోగ్యానికి మంచిదని డాక్టర్లు సూచించడంతో ఎంతోమంది కొబ్బరి నీళ్లు సేవిస్తున్నారు. కానీ కొబ్బరి బోండాల ధరలు మాత్రం ఆకాశాన్ని అంటుతున్నాయి. ఒక్కొక్క కొబ్బరి బోండా ధర 50 నుంచి 60 రూపాయలు ధర పలుకుతుంది. లీటర్ కొబ్బరినీళ్లు 300 రూపాయలు ధర పలుకుతుంది. దీంతో సామాన్యులు కొబ్బరి నీళ్లు తాగలేని పరిస్థితి నెలకొంది. రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. ఎండలు పెరుగుతున్న కొద్దీ ధరలు కూడా అందుబాటులో లేకుండా పోతున్నాయి. శీతల పానీయాలైన లెమన్, పైనాపిల్, కర్బూజా, మ్యాంగో, లస్సి, యాపి ల్ తదితర జ్యూసులు ఒక గ్లాసు ధర 50 రూపాయల వరకు పలుకుతుంది. పండ్ల ధరలు పెరగడంతో జ్యూస్ ధరలు కూడా పెంచారు. రోజురోజుకు జ్యూస్ వ్యాపారం చేసే వారి సంఖ్య పెరుగుతుంది. సీజన్ కావడంతో ఆదాయం లాభసాటిగా ఉండటంతో రోజుకొక జ్యూస్ దుకాణం వెలుస్తుంది. మినరల్ వాటర్ ధరలు సైతం పెరిగాయి. మరో రెండు మూడు నెలలు ఈ వ్యాపారం సాగనుంది. ఒకవైపు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటాయి. దీంతో జీవనం భారమైన సామాన్య ప్రజలకు శీతల పానీయాల ధరల పెంపు కూడా మరింత భారంగా తయారైంది. మార్కెట్లో పండ్ల ధరలు విపరీతంగా పెరిగాయి. ఉదయం తెచ్చిన పండ్లు సాయంత్రం లోపు అమ్ముకపోతే దెబ్బతింటున్నాయి. ఎండలకు వివిధ రకాల పండ్లు వాడిపోతుండడంతో మరుసటి రోజు అమ్మే పరిస్థితి లేకుండా పోతుంది. ఈ క్రమంలో పండ్ల వ్యాపారులు పరిస్థితులకు అనుగుణంగా నడుచుకుంటున్నారు. శీతల పానీయాలు అమ్మాలంటే ప్రతి షాపులో ఫ్రిజ్ లు ఉండాలి. విద్యుత్ సౌకర్యం అవసరం. దీంతో కరెంటు ఎక్కువ యూనిట్లు కాలుతుంది. ఒకవైపు దుకాణాలకి రాయి మరోవైపు విద్యుత్ బిల్లుల చెల్లింపు దుకాణదారులకు భారంగా మారింది. ఈ క్రమంలో వారు కూడా పరిస్థితుల నేపథ్యంలో ధరలను పెంచక తప్పడం లేదు. మంచినీళ్లు, కొబ్బరినీళ్ళ కే పరిమితం కాకుండా ప్రజలు జ్యూస్ కూడా తాగుతున్నారు. డిమాండ్ పెరగడంతో ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. వేసవిలో ఎండ దెబ్బ సోకకుండా ఉండాలంటే ఓఆర్ఎస్ పాకెట్ల తో పాటు శీతల పానీయాలు కూడా తాగాలని ఆరోగ్యంగా ఉంటుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. ఈ వేసవిలో ఆహారం తగిన మోతాదులో తీసుకోవడం ఇబ్బందిగానే ఉంది. ఈ క్రమంలోనే శీతల పానీయాలకు ప్రజలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అదేవిధంగా ప్రతిరోజు పుచ్చకాయలను తినడంతో పాటు జ్యూస్ కూడా తాగుతూ ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. పుచ్చకాయలు ఈ వేసవిలో ఆరోగ్యానికి మంచిదని డాక్టర్లు సూచించడంతో ప్రజలు ప్రాధాన్యత ఇస్తున్నారు. నిమ్మ కాయల సీజన్ కావడంతో నిమ్మరసం కూడా ఎక్కువగా సేవిస్తున్నారు. గ్రామాల్లో చలివేంద్రాలను కూడా ప్రారంభిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలతోపాటు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో, మున్సిపాలిటీల పరిధిలో కౌన్సిలర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ప్రారంభిస్తూ ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. దీంతో ప్రజల దాహార్తి తీరుతుంది.

# దిగొచ్చిన ప్రభుత్వం

**బకాయిల చెల్లింపులకు కసరత్తు ముమ్మరం**

**ఫలించిన మిల్లర్ల చర్చలు**

**డిఫాల్ట్ మిల్లర్లకు జలక్**

**600 కోట్ల బకాయిలకు విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**

**ధాన్యం దిగుమతికి అంగీకరించిన మిల్లులు**

**ఊపందుకోనున్న ధాన్యం కొనుగోలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** ఉమ్మడి నల్గొండ జిల్లాలో సంవత్సరాలుగా కొనసాగుతున్న ధాన్యం బకాయిల సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 201920 నుంచి 202324 వరకు రైస్ మిల్లర్లకు చెల్లించాల్సిన సుమారు రూ.600 కోట్ల బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో జిల్లాలో వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో కొత్త ఊపు కనిపిస్తోంది. ధాన్యం కొనుగోళ్లలో కీలక పాత్ర పోషిస్తున్న రైస్ మిల్లర్లతో ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన చర్చలు ఫలప్రదంగా మారాయి. ముఖ్యంగా డిఫాల్ట్‌గా గుర్తించిన సుమారు 60 మిల్లర్లపై ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తూ నోటీసులు జారీ చేయగా, వారు కూడా పెండింగ్ బకాయిల క్లియరెన్స్‌కు ముందుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి .బకాయిల విడుదలపై స్పష్టత...బకాయిల విడుదలపై స్పష్టత రావడంతో మిల్లర్లు ధాన్యం దిగుమతికి అంగీకరించడం ఈ పరిణామంలో కీలకంగా మారింది. ఇప్పటివరకు బకాయిల సమస్య కారణంగా ధాన్యం కొనుగోళ్లు మందగించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పెరగడం, చెల్లింపులు ఆలస్యమవ్వడం వంటి సమస్యలు తరచూ తలెత్తాయి. ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కొనుగోలు ప్రక్రియ మళ్లీ వేగం పుంజుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జిల్లాలోని ఐకేపీ కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే ఏర్పాట్లు వేగవంతమయ్యాయి. తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, గోదాముల సామర్థ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఊపందు కొనున్న కొనుగోళ్లు.. మిల్లర్లు ధాన్యం లిఫ్టింగ్ ప్రారంభిస్తే కేంద్రాల్లో నిల్వలు తగ్గి కొనుగోళ్లు సజావుగా సాగుతాయని అధికారులు భావిస్తున్నారు. ఇకపై బకాయిల చెల్లింపులను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు చిన్న, మధ్య తరహా మిల్లర్లకు ముందుగా చెల్లింపులు జరపనున్నట్లు సమాచారం. దీని వల్ల ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మిల్లర్లు కొంత ఊరట పొందనున్నారు.డిఫాల్ట్ మిల్లర్లకు జలక్.. డిఫాల్ట్ మిల్లర్లపై పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్దిష్ట గడువులోగా సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) సరఫరా చేయని మిల్లర్లపై లైసెన్స్ రద్దు, బ్లాక్‌లిస్టింగ్ వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు సంకేతాలు ఇస్తున్నారు. అలాగే కొనుగోలు నుంచి నిల్వ, రవాణా, సరఫరా వరకు ప్రతి దశలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ డిజిటల్ మానిటరింగ్‌ను బలోపేతం చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వం గుర్తించిన డిఫాల్ట్ మిల్లుల్లో మూడు మిల్లులు ఉన్నాయి. వారికి ప్రస్తుత యాసంగి సీజన్ ధాన్యం ఇచ్చే ప్రసక్తే లేదని సివిల్ సప్లై శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. రైతులకు తక్షణమే చెల్లింపులు... రైతులకు చెల్లింపులు ఆలస్యమవ్వకుండా నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసే విధానాన్ని మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కొనుగోలు పూర్తైన తర్వాత నిర్దిష్ట గడువులోనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. రూ.600 కోట్ల బకాయిల విడుదలతో జిల్లాలో ఆర్థిక చలనం పెరిగే అవకాశం ఉంది. మిల్లర్లు, రవాణా రంగం, కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించనుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 35 కోట్ల బకాయిలు మిల్లర్ల ఖాతాల్లో జమ కానున్నాయి. మొత్తానికి ప్రభుత్వంమిల్లర్ల మధ్య సమన్వయం మెరుగుపడటంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు మళ్లీ ఊపందుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. యాదాద్రి జిల్లాలో దాన్యం కొనుగోలు నిర్వహణకు 351 కొనుగోలు కేంద్రాలను మంజూరు చేసింది. ఇప్పటికే అనేక కొనుగోలు కేంద్రాలు క్షేత్రస్థాయిలో ప్రజాప్రతిని చేత ప్రారంభించడం జరిగింది. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తనివ్వకుండా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్లు వెంకారెడ్డి ,ఏ భాస్కర్ రావుల ఆదేశాలతో క్షేత్రస్థాయిలో సివిల్ సప్లై శాఖ మేనేజర్ హరికృష్ణ, సివిల్ సప్లై సంస్థ అధికారి రోజా రాణి ,జిల్లా సహకార శాఖ అధికారి మురళి రమణ ,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి నాగిరెడ్డి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు. అయితే బకాయిల చెల్లింపులు, నాణ్యత ప్రమాణాలు, సీఎంఆర్ సరఫరా వంటి అంశాల్లో క్రమశిక్షణ పాటించడం ప్రభుత్వం ముందున్న ప్రధాన సవాలుగా నిలుస్తోంది.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు రంగం సిద్ధం

**మే నెలలో ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం..**

**ఓటర్ల జాబితా ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన ఎన్నికల కమీషన్..ఈనెల 23న లోపు ముసాయిదా జాబితా సిద్ధం**

**అధికారులను ఆదేశించిన ఈసీ**

**ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 73 మండలాల్లో జడ్పిటీసీ, 766 స్థానాలకు ఎన్నికల నిర్వహణకు కసరత్తు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** తెలంగాణలో గ్రామీణ రాజకీయాలకు కీలకంగా భావించే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంది. మే నెలలో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలపడంతో ఎన్నికల యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధమవుతోంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన తొలి దశ చర్యలుగా ఓటర్ల జాబితా సవరణ, నవీకరణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 23లోపు ముసాయిదా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించడంతో గ్రామ పంచాయతీలు, మండల కార్యాలయాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్త ఓటర్ల నమోదు, చేర్పులు, తొలగింపులు, సవరణలు చేపట్టేందుకు బూత్ స్థాయి అధికారులు రంగంలోకి దించారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నతాధికారులు సూచించారు.ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో మొత్తం 73 జడ్పీటీసీ స్థానాలు, 766 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. జిల్లాల వారీగా పరిశీలిస్తే యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో జడ్పీటీసీ స్థానాలతో పాటు 178 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 23 మండలాల పరిధిలో జడ్పీటీసీ స్థానాలకు తోడు 235 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. నల్గొండ జిల్లాలో 33 మండలాల్లో జడ్పీటీసీ స్థానాలతో పాటు 353 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ మూడు జిల్లాల్లో కలిపి వేల సంఖ్యలో ప్రజాప్రతినిధుల ఎన్నిక జరగనున్న నేపథ్యంలో రాజకీయంగా భారీ కసరత్తు ప్రారంభమైంది. అయితే రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టత ఇవ్వకపోవడం అభ్యర్థుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు కేటాయించే స్థానాలపై అధికారిక ప్రకటన వెలువడకపోవడంతో ఆశావహులు తమ ప్రణాళికలను ఖరారు చేయలేకపోతున్నారు. గత ఎన్నికల రిజర్వేషన్లను ఆధారంగా చేసుకుని లెక్కలు వేసుకుంటున్నప్పటికీ తుది నిర్ణయం మారే అవకాశముండటంతో ఉత్కంఠ నెలకొంది. ఇదిలా ఉండగా ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే గ్రామ స్థాయిలో చురుకుదనం ప్రదర్శిస్తున్నాయి. అభ్యర్థుల ఎంపిక, వర్గాల సమీకరణ, ప్రభావవంతులు మద్దతు పొందడంపై దృష్టి సారించాయి. గ్రామాల్లో పాత విభేదాలు, కొత్త కూటములు, సామాజిక సమీకరణలు మళ్లీ చర్చకు వస్తున్నాయి. స్థానిక స్థాయిలో రాజకీయ ఉత్కంఠ రోజురోజుకూ పెరుగుతోంది. ఎన్నికల షెడ్యూల్ అధికారికంగా విడుదలకాకముందే అభ్యర్థులు ప్రజల్లో చురుకుగా తిరుగుతూ మద్దతు కూడగట్టే ప్రయత్నాలు ప్రారంభించారు. అభివృద్ధి పనులు, స్థానిక సమస్యలు, సంక్షేమ పథకాలు ప్రధాన అజెండాలుగా మారనున్నాయి. గ్రామీణ స్థాయిలో ప్రభావం చూపే నాయకత్వాన్ని ఎంచుకునే ఈ ఎన్నికలు జిల్లాలో రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేయనున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజకీయ వేడి మరింత పెరగనుండగా, రిజర్వేషన్లపై ప్రభుత్వం త్వరితగతిన స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్ని వర్గాలూ కోరుతున్నాయి. ఎన్నికల ప్రక్రియ పూర్తి స్థాయిలో ప్రారంభం కావడంతో గ్రామీణ రాజకీయాలు మరింత ఉత్కంఠభరితంగా మారనున్నాయి.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ తనిఖీలు

**బీబీనగర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శనివారం విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఉదయం నుంచి కార్యాలయంలోకి ప్రవేశించి అధికారులు తనిఖీలు చేపట్టారు. కీలక దస్త్రాలు, రిజిస్టర్ లను తనిఖీ చేశారు. భూ క్రయ విక్రయాలపై జరిగిన డాక్యుమెంట్లను పరిశీలన జరిపారు. పలు విభాగాలకు సంబంధించిన రికార్డులను క్షుణంగా పరిశీలించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఫీజుల లావా దేవులపై వివరాలు సేకరించారు. గతంలో ఏసీబీ అధికారుల దాడులు, ప్రస్తుత విజిలెన్స్ అధికారుల సోదాలు నిర్వహించడంతో సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. సోదాలు నిర్వహించిన వారిలో విజిలెన్స్ సిఐ దశరథ, ఎఫ్ఆర్ఓ మనోహర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భూదానోద్యమ స్పూర్తి చిరస్థాయిగా

**నిలవాలి : టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్18,ప్రభాతవార్త:** భూదానంతో ప్రపంచ పటంలో పోచంపల్లికి అరుదైన గౌరవం లభించిందని అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు, శనివారం మున్సిపల్ కేంద్రంలోని భూదా నోద్యమం 75వ వజ్రోత్స వాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రథమ భూదాత వెదిరే రామచంద్రారెడ్డి విగ్రహ ప్రారంభోత్స వ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.... అన్ని దానాలలో భూదానం అత్యున్న తమని పేర్కొన్నారు. భూమి లేని పేదలకు భూమి అందించాలనే గొప్ప లక్ష్యంతో ప్రారంభమైన భూదానోద్యమం దేశ చరిత్రలో మహోన్నత అధ్యాయంగా నిలిచిందన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, గ్రామ స్వరాజ్య సాధనకు ఈ ఉద్యమం కీలకంగా మారిందని వివరించారు. తమ కుటుంబం కూడా భూదాన స్ఫూర్తిని ఆచరణలో పెట్టిందని పేర్కొంటూ, తమ తాత సంపాదించిన భూమిలో నుంచి 50 ఎకరాలను దానం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఇటీవల గ్రామాభివృద్ధి కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్, సబ్‌స్టేషన్ నిర్మాణానికి 11 ఎకరాల భూమిని అందజేసిన విష యాన్ని వెల్లడించారు. వెదిరే రామచంద్రారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం లో పాల్గొనడం తనకు గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. భూదానోద్య మానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. భూమి పంచిపెట్టడం ద్వారా పేదరిక నిర్మూలన, గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా సాగిన ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా లక్షల ఎకరాల భూమి దానానికి దారితీసిందని అన్నారు. భూదానోద్యమానికి పుట్టినిల్లు అయిన పోచంపల్లి తెలంగాణకు గర్వకారణమని పేర్కొంటూ, అహింసా మార్గంలో సామాజిక మార్పు సాధ్యమని ప్రపంచానికి చాటి చెప్పిన ఉద్యమంగా దీనిని అభి వర్ణించారు. భూసంస్కరణల చరిత్రలో ఇది స్వర్ణాధ్యాయంగా నిలిచిం దని చెప్పారు. భూదానోద్యమం అందించిన సమాన హక్కుల సమాజ నిర్మాణ స్ఫూర్తిని భావితరాలు కొనసాగించాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపు నిచ్చారు.

# లబ్ధిదారులకు ఊరట.. ఎన్ఎఫ్‌బీఎస్‌పై కీలక మార్పులు

## ఎంపీడీవోల పరిధిలోకి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం

## కుటుంబ యజమాని మరణిస్తే త్వరితగతిన ఆర్థిక సాయం

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబాల్లో ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న వ్యక్తి అకాల మరణం చెందినప్పుడు ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు అమలు చేస్తున్న జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్‌బీఎస్) నిర్వహణలో ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. ఈ పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలన, ఆమోదం, నిధుల విడుదల సహా పూర్తి బాధ్యతలను ఇకపై మండల పరిషత్ అభివృద్ధి అధికారుల (ఎంపీడీవోలు) పరిధిలోకి తీసుకువస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

### తహసీల్దార్ల నుంచి ఎంపీడీవోలకు బాధ్యతలు

ఇప్పటివరకు ఈ పథకానికి సంబంధించిన దరఖాస్తులు రెవెన్యూ శాఖ పరిధిలో ఉండేవి. తహసీల్దార్లు పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపేవారు. అయితే రెవెన్యూ అధికారులపై పెరుగుతున్న పని ఒత్తిడి కారణంగా క్షేత్రస్థాయి విచారణ, ఆమోద ప్రక్రియ, నిధుల విడుదలలో జాప్యం జరుగుతోందని ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్యను అధిగ మించేందుకు హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ బాధ్యతలను ఎంపీడీవోలు, పురపాలక కమిషనర్లకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది.

### దరఖాస్తుల ప్రక్రియలో మార్పులు

ఇకపై గ్రామ పంచాయతీల ద్వారా వచ్చే దరఖాస్తు లను ఎంపీడీవోలు పర్యవేక్షించి వేగంగా విచారణ జరిపించి త్వరి తగతిన నిధులు విడుదలయ్యేలా చర్యలు తీసుకోనున్నారు. పంచాయతీ కార్యదర్శుల సహకారంతో క్షేత్రస్థాయి పరిశీలన మరింత వేగవంతం కానుంది. దరఖాస్తులు ఇకపై గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఎంపీడీవో కార్యాలయానికి చేరే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేశారు.

### అర్హతలు, ఆర్థిక సాయం వివరాలు

ఈ పథకం కింద 18 నుంచి 60 ఏళ్ల లోపు వయసు కలిగి, కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న వ్యక్తి మరణించిన పేద కుటుంబాలు అర్హులు. అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తోంది. లబ్ధిదారులు స్థానిక గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. పథకం ప్రయోజనాలు ఇలా.. లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గుతుంది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోనే దరఖాస్తు స్థితిగతులు తెలుసుకునే అవకాశం ఉంటుంది. మంజూరైన నిధులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. సేవలు మరింత వేగంగా అందుతాయని పేద వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

### పథకాన్ని ప్రజలకు వేగంగా చేరుస్తాం

**ఎస్పీ జయలక్ష్మీ, ఎంపీడీవో, చిట్యాల**



ఎన్ఎఫ్ బీఎస్ బాధ్యతలు తమ పరిధిలోకి రావడంతో గ్రామ స్థాయిలోనే మరింత సమర్థంగా అమలు చేస్తాం. గ్రామ పంచాయతీల ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తును తక్షణమే స్వీకరించి నమోదు చేస్తామని చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హత కలిగిన కుటుంబాలను త్వరగా గుర్తిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తుల స్థితిని ఎప్పటికప్పుడు పారదర్శకంగా అప్‌డేట్ చేస్తూ లబ్ధిదారులకు సమాచారం చేరవేస్తాము. ఎంపీడీవో కార్యాలయాల ద్వారానే అన్ని ప్రక్రియలు పూర్తి చేసేలా వ్యవస్థను సమన్వయం చేస్తామని తెలిపారు. పేద కుటుంబాలకు ఆర్థిక సాయం ఆలస్యం కాకుండా వేగంగా అందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.




## అనుమానాస్పద స్థితిలో యువకుడి ఆత్మహత్య

**సూర్యాపేట, ఏప్రిల్ 18 (ప్రభాత వార్త) :**



పెన్‌పహాడ్ మండల పరిధిలోని అనంతారం అడ్డరోడ్డు వద్ద శనివారం ఉదయం అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు వేప చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గరిడ్డేపల్లి మండలంలోని పోనుగోడు గ్రామానికి చెందిన షేక్ హుసేన్ (36), తండ్రి షేక్ జానీ, తల్లి షేక్ సాజిదా బేగం. వృత్తిరీత్యా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న హుసేన్, సొంత పనుల నిమిత్తం గ్రామానికి వచ్చాడు. శుక్రవారం ఉదయం 5 గంటల సమయంలో హైదరాబాద్‌కు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరిన ఆయన, శనివారం తెల్లవారుజామున అనంతారం గ్రామ పరిధిలోని అడ్డరోడ్డు వద్ద మిషన్ భగీరథ ట్యాంక్ సమీపంలోని వేప చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందిన స్థితిలో కనిపించాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ కాస్తల గోపీకృష్ణ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పొడిచేటి నిర్మల

**కట్టంగూర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త,**



మండల కేంద్రానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ పొడిచేటి నిర్మల జిల్లా ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా ఎంపికయ్యారు. ఇటీవల డిఆర్డీఓ వై.శేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని, రూ.1000ల నగదును అందజేసి శాలువాతో సన్మానించారు. కాగా నల్గొండ జిల్లాలో కృషితో, నిబద్ధతతో పనిచేస్తున్న ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లను సత్కరించగా అందులో నిర్మల ఒకరు. కాగా పీఏ పల్లి మండలంలోని ఎర్రగుంట తండాకు చెందిన కే.అనిత కూడా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏపిఓ కె. రామ్మోహన్ మాట్లాడుతూ పనితీరు, విధి పట్ల నిబద్ధతను డిఆర్ డి ఓ వై. శేఖర్ రెడ్డి ప్రశంసించి, ఇతరులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారని తెలిపారు. అలాగే ఎన్.ఎం.ఎం.ఎస్ హాజరు నమోదును సమయానికి, ఖచ్చితంగా చేయాలని సూచించారు. దీంతో పారదర్శకత పెరిగి, పనుల పర్యవేక్షణ సులభమవు తుందని ఎపిఓ అన్నారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ పొడిచేటి నిర్మల మాట్లాడుతూ జిల్లాలో ఎన్.ఎం.ఎం.ఎస్ ద్వారా హాజరు నమోదు అధికంగా చేసినందుకు గాను ఈ ప్రోత్సాహక బహుమతి అందించారని, ఈ ప్రోత్సాహకం తన బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకం

## ఆర్‌వైఎస్ఎస్ వైఈఎల్ అధికారి యశ్వంత్ రెడ్డి



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు పెట్టుబడులు తగ్గి ఆదాయం పెరగడమే కాకుండా భూమి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని రైతు సాధికార సంస్థ (ఆర్‌వైఎస్ఎస్) వైఈఎల్ అధికారి యశ్వంత్ రెడ్డి తెలిపారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని రైతులకు ప్రీమాన్‌సూన్ డ్రై సోయింగ్ (పీఎండీఎస్) బహుధాన్యాల విత్తనాల కిట్‌లను మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు, గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నరసింహగౌడ్‌లతో కలిసి ఆయన శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యతను వివరించారు. ప్రస్తుతం ఉన్న పంటల కోత అనంతరం రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కిట్‌లను రైతులు వినియోగించు కోవాలని సూచించారు. బహుధాన్యాల కిట్‌లలో పప్పు జాతులు, నూనెజాతులు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు, పచ్చిరొట్ట విత్తనాలు కలిపి దాదాపు 20కు పైగా రకాల విత్తనాలు ఉన్నాయని తెలిపారు. ఇవి నేల సారాన్ని పెంచడంలో, భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. బహుధాన్యాల సాగు కేవలం విత్తనాలే కాకుండా నేలకి జీవం పోసే శక్తిగా పనిచేస్తుందని తెలిపారు. రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి పద్ధతుల వైపు మళ్లాలని, తద్వారా పెట్టుబడులు తగ్గి ఆదాయం పెరుగుతుందని సూచించారు. బహుధాన్యాల సాగు ద్వారా నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి పోషకాలు అధికంగా లభిస్తాయని, నేల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరిగి ఎండకాలాన్ని తట్టుకునే శక్తి పెరుగుతుందని వివరించారు. ప్రకృతి వ్యవసాయం పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా మనుషుల ఆరోగ్యానికీ దోహదపడుతుందని పేర్కొన్నారు. మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతులు ప్రకృతి పద్ధతిలో సాగు చేసి దీనిపై మరింత ఆసక్తి చూపాలని కోరారు. దీని ద్వారా భూమిలో సేంద్రియ కార్బన్ పెరిగి, పంట దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్రాంపల్లి వ్యవసాయ విస్తరణాధికారి వీణకుమారి, ఆర్ వైఎస్ఎస్ ప్రతినిధులు రవితేజ, కోటేశ్వర్ రావు, అక్షర ఎన్‌జీవో ప్రతినిధులు వెంకటేశ్వ రావు, అరవింద్, రైతులు మైల నరసింహ, గోపగోని కృష్ణ, బండ నీరజ, విశ్వరూపం, గోపగోని శేఖర్, కూరాకుల వెంకటేష్, భాషగోని అంజయ్య, కుమార్, కొండూరి స్వామి, దేవరబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

## సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్ అన్నారు. చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పోషణ్ పక్వాడా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రక్త హీనతతో బాధపడుతున్న వారిని గుర్తించి పౌష్టికాహారం అందించాలన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నపిల్లలను చర వాణులకు దూరంగా ఉంచాలని, ఆట-పాటల ద్వారా విద్య అందించాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల సేవలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అంతకు ముందు అంగన్వాడీ టీచర్లు గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం, పరిశుభ్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో ఏఎన్ఎం డి. మల్లమ్మ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు డి. ధనలక్ష్మి, ఎన్. హంసమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సహాయం

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 18** చెరువుగట్టు గ్రామానికి చెందిన వంపు లక్ష్మమ్మ ఇటీవలి అనారోగ్యంతో మరణించారు. శనివారం ఆమె దశదినకర్మ సంద ర్భంగా గ్రామ సర్పంచ్ నేతగాని కృష్ణయ్య ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వారాల రమేష్, రిటైర్డ్ ఎంఈఓ దొడ్డి యాదయ్య, స్థానిక నాయకులు కుకుట్ల చంద్రయ్య, కుకుట్ల గణేష్, ఒంపు లింగయ్య, ఒంపు శివ, వార్డు సభ్యులకు కుకుట్ల శ్రీకాంత్, కట్ట సాయి పాల్గొన్నారు.

## గురుకుల సీటు సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం

### – పాఠశాలకు ప్రింటర్ విరాళం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 18** నార్కట్‌పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన దాసోజు సురేంద్రచారి – లిఖిత శ్రీ దంపతుల కూతురు గురుకుల పాఠశాలలో సీటు సాధించి తన ప్రతిభతో కుటుంబానికి, పాఠశాలకు, గ్రామానికి గౌరవం తీసుకువచ్చింది అని గ్రామ తాజా, మాజి సర్పంచులు నేతకానీ కృష్ణయ్య, మల్గా బాలకృష్ణలు అభినందించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. తనకు గురుకులంలో సీటు లభించిన ఆనందంలో, తాను చదువుకున్న పాఠశాలకు తిరిగి సహాయం చేయాలనే ఉద్దేశంతో రూ.20,000 విలువైన ప్రింటర్‌ను అందజేసి అందరి ప్రశంసలు పొందింది. విద్య పట్ల ఆమె చూపిన నిబద్ధతతో పాటు సేవాభావం గ్రామస్థులను ఆకట్టుకుంది. గ్రామంలో విద్యార్థుల ప్రగతికి ఇది ఒక ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సన్మాన కార్యక్రమంలో రేగట్టే నవీన్ రెడ్డి, సెక్రటరీ రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు దాసోజు బిందు, చీర సత్తెమ్మ, కూకుట్ల చంద్రయ్య, గౌరీదేవి రాములమ్మ, మోటె నాగరాణి, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి కోసం లక్ష్మీనరసింహ మహాయాగం



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట మండలంలోని మున్నూరు కాపు సత్రంలో విశ్వశాంతి కోసం లక్ష్మీ నరసింహ మహా యాగాన్ని తలపెట్టినట్టు డిప్యూటీ మాజీ చైర్మన్ నేటి విద్యాసాగర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాగంలో సుమారు 108 జంటలు పాల్గొంటున్నాయని ఆయన అన్నారు ఈ యాగంలో ఎవరైనా పాల్గొనవచ్చునని ఇది లోకకళ్యాణం కోసం విశ్వశాంతి ఏర్పాటు చేస్తున్న మహాయాగమని ఆయన అన్నారు. అంతేకాకుండా ఈ యాగం అక్షయ తృతీయ సందర్భంగా ఏర్పాటుచేసిన మహాయాగం అని ఆయన తెలిపారు ఈ హోమంలో 33 యాగ కొండలతో ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. యాదాద్రి మహా మంత్రంలో 33 అక్షరాలకు సంకేతంగా ఈ 33 హోమ గుండాలను ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. అంతేకాకుండా ఈ 33 గుండాలలో ఒక్కొక్క అధిదేవతను ఆవాహ చేసేందుకు అర్చకులు అన్ని ఏర్పాటు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ హోమంలో నవనారసింహులకు అష్టలక్ష్మిలకు షట్ సుదర్శనాలకు ఆహుతులను ఇస్తామని ఆయన అన్నారు. అంతేకాకుండా ఈ యాగంలో పాల్గొనే వారికి ఎన్ని వేల మంది వచ్చినా నిత్య అన్నదానం భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ మున్నూరు కాపు సత్రం ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 18, (ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహ స్వామి దేవస్థానంలో శని వారం సాయంత్రం స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్ల ను దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూలమాలతో స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వామి అమ్మవార్లకు ఆయన ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద పండితులు కలిసి ఆయనకు ఘనంగా ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేందర్ ఆచార్యులు, శ్రీధరాచార్యులు, వజ్జల లక్ష్మణాచార్యులు, ఆలయ అధికారులు రాజన్ బాబు, సీతారామాచార్యులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు. పారిశుధ్య కార్మికుల నిరసన

**రాజాపేట ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



పెండింగ్ లో ఉన్న తమ జీతాలు వెంటనే చెల్లించాలని పారిశుధ్య కార్మికులు బొందుగుల గ్రామపంచాయతీ ముందు నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకెళితే మండలంలోని బొందుగుల గ్రామపంచాయతీ కార్మికులకు గత నాలుగు నెలలకు పైగా జీతాలు రావాల్సి ఉందని సెక్రటరీని అడిగితే జీతాలు రాలేదంటూ, ఉన్నప్పుడిస్తానంటూ దాటవేస్తున్నాడన్నారు. గతంలో జిల్లా అధికారులకు గుర్తు చేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. జీతాలు రాక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బకాయి పూర్తి వేతనాలు అందించి ప్రతినెల చెల్లించే విధంగా కృషి చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## సమస్యల పరిష్కారానికి ఆందోళన

**నడిగూడెం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**

ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 20, 21 తేదీలలో మండల పరిషత్ కార్యాలయాల ముందు నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ మండల వెంకన్న కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథక చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. పథకం పేరు మార్చి పదక లక్ష్యాన్ని మీరు కారుస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి సరిపడనిధులు కేటాయించలేదన్నారు. ఉపాధి పనులు చేసే కూలీలను రెండు పూటలా ఫోటోలు తీయాలని ఆలోచనను విరమించుకోవాలన్నారు. మార్చి నుండి ఆగస్టు వరకు ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ వర్తింపజేయాలన్నారు. సంవత్సరంలో 200 రోజులు పనులు కల్పించి రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధనకు నిర్వహించే ధర్నాలో అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తహసిల్దార్‌ను సన్మానించిన నాయకులు



**నడిగూడెం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

:నడిగూడెం మండల నూతన తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన సోమపొంగు సూరయ్యను శని వారం టిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, ఈకే పేట సర్పంచ్ దొడ్డి నరసింహారావు, టిఆర్ఎస్ నాయకులు దేవ బత్తిని సురేష్, దేవతని వెంకట నరసయ్య, అనంతుల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి,, ఎస్కే జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో తొలగిన ఇక్కట్లు



**నడిగూడెం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**

మండలంలోని ఈకే పేట తండా గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ సమస్యలకు పరిష్కారం చేపట్టారు. కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను పైకి బిగించారు. విద్యుత్ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు సర్పంచ్ ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ అన్నారు. ఏ డి ఈ రాము నాయక్, ఏ ఈ గణేష్, విద్యుత్ సిబ్బంది సహకారంతో గ్రామంలో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటుతోపాటు పలు విద్యుత్ సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ రాంబాబు, వార్డు సభ్యులు అమ్రూ, మదార్, తదితరులు పాల్గొన్నారు.

## వరి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మోటకొండూర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**

మాటూరులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ జన్నె సిద్ధులు, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లందుల మల్లేష్ గౌడ్ తో కలిసి ప్రారంభిం చారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ బైరపాక రాములు, వార్డు మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.




## జనాభా గణనపై శిక్షణ



**నడిగూడెం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**

జనాభా లెక్కలు 2027 పై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శనివారం స్థానికంగా శిక్షణ ఇచ్చారు. జనాభా లెక్కలు ఏ విధంగా నిర్వహించాలో సూచనలు చేశారు. జనాభా లెక్కలకు ఇంటింటికి వెళ్ళినప్పుడు సేకరించాల్సి న అంశాలను తెలియజేశారు. పారదర్శకంగా జనాభా లెక్కలు చేయాలని అన్నారు. పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సూరయ్య, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎంఈఓ వనం సత్యనారాయణ, ఆర్ ఐ గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ

**నడిగూడెం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

నడిగూడెం లోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే వారికి శనివారం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పోస్ట్ ఆఫీస్, గ్రామీణ వికాస బ్యాంక్, పోలీస్ స్టేషన్, ఎంఈఓ, వెలు గు ఆఫీస్ లలో పనిచేసే సిబ్బందికి, హమాలీలకు, ఉపాధి కూలీలకు ఓఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు తో పాటు మజ్జిగ, కొబ్బరి నీళ్ల , ద్రవాలు ఎక్కువ గా తీసుకోవాలని వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు ఈ సందర్భంగా వారికి సూచించారు. పనుల వద్ద తీసుకోవాల్సి న జాగ్రత్తలను తెలియజేశారు.

## జనగణన సర్వే బృందానికి శిక్షణ



**మునగాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల వ్యాప్తంగా జనగణన సర్వే కార్యక్రమం శిక్షణను తాసిల్దార్ సరితా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే బృందానికి నేటి నుండి ఆరు రోజుల పాటు శిక్షణా ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదటి విడత శిక్షణ శిబిరానికి నేడు 45 మంది హాజరు కాగా, రెండవ విడత శిక్షణ శిబిరం బుధవారం నుండి ప్రారంభం కానున్నదని అన్నారు. రెండవ విడత శిక్షణా శిబిరానికి 44 మంది హాజరుకానున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, ఆర్ ఐ రామారావు, శిక్షణ (ట్రైనర్స్) ఎన్ కోటేశ్వరరావు, ఉపేందర్, పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం దందాపై కలెక్టర్‌కు నివేదిక.....

**చండూరు,ఏప్రిల్18,ప్రభాతవార్త:**

రేషన్ బియ్యంతో దందా చేస్తున్నవారి చిట్టాతోపాటు వారి నేర చరిత్రను జిల్లా కలెక్టర్‌కు నివేదించనున్నట్టు పౌర సరఫరాలశాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహశిల్దార్ మాచన రఘునందన్ తెలిపారు. శనివారం ఆయన చండూరులో మాట్లాడుతూ ఎన్నిమార్లు పట్టుబడ్డా పదేపదే అదేపని చేస్తూ, కొందరు రేషన్ బియ్యం మాఫియా చేస్తున్నారని అన్నారు. చదూరు, నాంపల్లి ప్రాంతాలను ఎంచుకుని రేషన్ బియ్యం కొనుగోలు చేసి రైస్ మిల్లుల్లో పెట్టి గుట్టుగా పలు చిన్న మిల్లులకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం

**మర్రిగూడ,ఏప్రిల్18,ప్రభావార్త:**



కొండూరు అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణపక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సీతారాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు,చిన్నారులకు అందించే పౌష్టిక ఆహారం గురించి,దాని ప్రాముఖ్యత గురించి వివరించారు.గ్రామంలోని ప్రతి గర్భిణీ, బాలింతలు,చిన్నారులు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ యశోద,పంచాయతీ సెక్రటరీ శ్రవణ్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయురాలు నిర్మల, అంగన్వాడీ టీచర్లు శోభ,లక్షి మ్మ,ఆశ వర్కర్ వసంత,తల్లులు,చిన్నారులు పాల్గొన్నారు.



## జన గణన శిక్షణ తరగతులు

**మర్రిగూడ,ఏప్రిల్18,ప్రభావార్త:**

2027 భారత జన గణన ప్రక్రియలో భాగంగా మండల స్థాయి ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు శిక్షణ కార్యక్రమం శనివారం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఛార్జ్ ఆఫీసర్ జక్కర్తీ శ్రీనివాస్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి మునయ్య,ఎంఈవో శారద హాజరయ్యారు ఈ సందర్భంగా మండల ఛార్జ్ ఆఫీసర్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో జన గణన కీలక పాత్ర పోషిస్తుందని,ఎన్యూమరేటర్లు ఎంతో నిబద్ధతతో,ఖచ్చితమైన వివరాలను సేకరించాలని సూచించారు. మాస్టర్ ఫీల్డ్ ట్రైనర్లు రజనీకాంత్,శంకరయ్య పాల్గొని, గణన సమయంలో పాటించాల్సిన నిబంధనలు,మొబైల్ యాప్ వినియోగం సమాచార సేకరణలో మెళకువలపై సమగ్రమైన అవగాహన కల్పించారు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఎస్.జి.టిలు,స్కూల్ అసిస్టెంట్లు ఈ శిక్షణలో పాల్గొని, తమకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు.గణన ప్రక్రియను తప్పులు లేకుండా పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎంపీడీఓ మునెయ్య పేర్కొన్నారు.శిక్షణ పొందిన ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వివరాలు సేకరించే విధానంపై మాస్టర్ ట్రైనర్లు ప్రాక్టికల్ డెమో ఇచ్చారు.

## ఆస్తి పన్ను బకాయిలు లేనివారు మాత్రమే రాయితీకి అర్హులు..

**చండూరు,ఏప్రిల్18,ప్రభాతవార్త:**

పట్టణంలో గల నివాసాలు,బహుళ వాణిజ్య భవనాలకు గతంలో ఎలాంటి ఆస్తి పన్ను బకాయిలు లేనివారు మాత్రమే ఐదు శాతం రాయితీకి అర్హులు అవుతారని మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం తెలిపారు 2026 మార్చి 31లోపు రూపాయి కూడా ఆస్తి పన్ను బకాయి ఉండకూ డదని,2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొత్తం ఆస్తి పన్నును ఈనెల 30వ తేదీలోగా పూర్తిగా చెల్లించిన వారికి పన్నులో ఐదు శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుం దన్నారు. బకాయి ఉన్నవారు చెల్లిస్తే ఈ ఏడాదికి సంబంధించిన పన్నులో ఐదు శాతం రాయితీ వర్తిస్తుందని అన్నారు.ఆస్తిపన్నును మొదటి మూడు నెలల్లోగా చెల్లించాల్సి ఉంటుందని, ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఆరు నెలల ఆస్తి పన్నును జూన్ నెలాఖరులోగా చెల్లించకుంటే ఆస్తిపన్నుపై అపరాధ రుసుం పడుతుందని,అదేవిధంగా అక్టోబర్ నుంచి మరుసటి ఏడాది మార్చికి సంబంధించిన ఆరునెలల ఆస్తిపన్నును డిసెంబర్ నెలాఖరు లోగా చెల్లించాల్సి ఉంటుందని,ఈ ప్రకారం ఆస్తిపన్ను చెల్లించనివారు అపరాధ రుసుముతో సహా చెల్లించాల్సి ఉంటుందన్నారు.ఈ ఆస్తి పన్ను చెల్లింపులకు సంబంధించి గడువు ప్రకారం చెల్లించకపోతే ఆటోమెటిక్‌గా కంప్యూటర్లో అపరాధ రుసుముతో జనరేట్ అవుతుందన్నారు.దీనిపై చాలా మందికి సరైన అవగాహన లేకపోవడంతో అపరాధ రుసుము చెల్లించాల్సి వస్తోందని వెల్లడించారు.ఆపరాధ రుసుము పడకుండా ఉండాలంటే ఏప్రిల్ నెలలోనే



## రేషన్ బియ్యం సరఫరాలో అక్రమాలకు పాల్పడితే లైసెన్సులు రద్దు చేస్తాం.....

**చండూరు రూరల్,ఏప్రిల్18,ప్రభాతవార్త:**

ప్రజా పంపిణీలో అక్రమాలను ఉపేక్షి ంచే ప్రసక్తే లేదని పౌర సరఫరాలశాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసిల్దార్ మాచన రఘునందన్ అన్నారు.శనివారం ఆయన చండూరు పౌర సరఫరాలసంస్థ గిడ్డంగిని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ దుకాణాల కు రవాణా అయ్యే బియ్యం సక్రమగా చేరుతుందా లేదా అని తెలుసుకున్నారు.గిడ్డంగిలో ఉన్న నిల్వలను పరిశీలించారు.సిసి టివి కెమెరాలు పని చేయకపోవడంపట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు.బియ్యం చేరవేయడంలో అక్రమాలకు పాల్పడితే గుత్తేదారు లైసెన్స్ రద్దు చేస్తామని రఘునందన్ హెచ్చరించారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**చండూరు,ఏప్రిల్18,ప్రభాతవార్త:**

చండూరు మండలంలో గల పుల్లెంల గ్రామ ప్రజలకు సురక్షి త త్రాగునీరు అందించాలని తాను పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే లక్ష్యంతో దాత (అడ్వకేట్) వడ్డగాని రవికుమార్ ముందుకు వచ్చారు.తన సొంత డబ్బులతో నూతన గ్రామ పంచాయతీ భవనం దగ్గర వాటర్‌ప్లాంట్ ఏర్పాటుచేసి శనివారం ప్రారంభించారు.సురక్షి త త్రాగునీటిని అందించారని గ్రామస్థులు దాత రవికుమార్‌ని అభినందించారు.ఈ కార్యక్రమంలో హేమ్‌చందర్,దుర్గ ప్రసాద్,గ్రామ సర్పంచ్ ముక్కముల వెంకన్న,ఉప సర్పంచ్ చెడుబుద్ధి ఉషయ్య,మాజీ ఎంపీటీసీలు సీత యాదయ్య,వడ్డగాని రాఘవేందర్,మందడి శంకర్ రెడ్డి,గోపిడి వెంకట్ రెడ్డి,వడ్డగాని చంద్రశేఖర్ గౌడ్,లగ్గోని దశరథ, భూతరాజు బాలరాజు,పాలకూరి రాములు, ఇరిగి బుచ్చయ్య, ముక్కముల నర్సింహ్మా,కొల్లోజు మాధనచారి,నడికూడ వెంకటాచారి పాల్గొన్నారు.

## విద్యుత్ లోఓల్టేజ్ సమస్యకు పరిష్కారం. .



**చండూరు,ఏప్రిల్18,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో గల సర్దార్ కాలనీలో విద్యుత్ లో వోల్టేజి సమస్యకు నూతనంగా అదనపు 100 కె.వి.ఏ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు మునుగోడు విద్యుత్‌శాఖ ఏ.డి.ఈ అశోక్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా శనివారం చండూరు విద్యుత్ ఏ.ఈ సాయి గణేష్ మాట్లాడుతూ ఓవర్ లోడ్ కారణంగా తరచూ లైన్లు,జంపర్లు కాలిపోవడం జరిగేదని,ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని సర్దార్‌కాలనీకి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎక్కడైనా విద్యుత్ సమస్య,లో ఓల్టేజ్ సమస్య తలెత్తితే తక్షణమే అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరిస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చండూరు టౌన్ లైన్‌మెన్ షరీఫ్ పాష,లైన్ ఇన్ స్పెక్టర్ ముత్తయ్య,చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం...

**చండూరు,ఏప్రిల్18,ప్రభాతవార్త:**

చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,కమిషనర్ ఎల్.మల్లేశ్ లు తెలిపారు.శనివారం పాఠశాల ప్రధానోద్యాయులు ఏ.కోటేశ్వర్‌రెడ్డి పాఠశాలలో నెలకొన్న సమస్యలపై మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులుకు తెలిపారు.మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో నిర్మించాలని,పాఠశాల ఆవరణంలో వరద నీరు నిలవకుండా పనులు




## కేటీఆర్ సమక్షంలో పాల్వాయి స్రవంతి జన్మదిన వేడుకలు



**మునుగోడు ఏప్రిల్ 18 (ప్రభాతవార్త)**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు, మునుగోడు నియోజకవర్గ నేత పాల్వాయి స్రవంతి రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అలాగే మాజీ మంత్రులు టి. హరీష్ రావు, జి. జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మరోమారు కేక్ కట్ చేయించి పువ్వుల గుచ్చం ఇచ్చి శాలువా కప్పి జన్మదిన వేడుకలు జరిపి స్రవంతి ని ఆశీర్వదించారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాల్వాయి స్రవంతి మాట్లాడుతూ జీవితంలో కొన్ని మధురానుభూతులు ఎప్పటికీ మర్చిపోలేనివన్నారు. మునుగోడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చూపించే ఆప్యాయత, అనురాగాలు కూడా అలాంటిదే అన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా నిలబడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మారగోని అంజయ్య గౌడ్, మేకల శ్రీనివాస్ రెడ్డి, పోలగోని సైదులు గౌడ్, పాల్వాయి వెంకట్ రెడ్డి, గజ్జల బాలరాజు గౌడ్, జిట్టగొని మల్లేష్,మహంకాళి రాజేష్,గోపి రెడ్డి, బైరు నరేష్, గుర్రాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల సంత బహిరంగ వేలం

**మునుగోడు ఏప్రిల్ 18 (ప్రభాతవార్త)**

మునుగోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈనెల 21 న ఉదయం 11 గంటలకు పశువుల సంత బహిరంగ వేలం 20262027 సంవత్సరమునకు గాను నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఈనెల 20 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు 80 వేల రూపాయలను గ్రామ పంచాయతీలో డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాలకు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

## పాల్వాయి స్రవంతి ని ఆశీర్వదించిన కేసీఆర్



**మునుగోడు ఏప్రిల్ 18 (ప్రభాతవార్త)**

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మునుగోడు నియోజకవర్గ నేత పాల్వాయి స్రవంతి రెడ్డి జన్మదిన వేడుకలు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఘనంగా నిర్వహించారు. శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి స్రవంతిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ కేసిఆర్ ఆశీస్సులతో మునుగోడు నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# ఏ.ఐ.కే.ఎం.ఎస్ నల్లగొండ జిల్లా 11వ మహాసభను జయప్రదం చేయాలి

**అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కోశాధికారి గజ్జి రవి**

**కట్టంగూర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త,** ఈ నెల 22న శాలిగౌరారం మండలం ఇటుకుల పహాడ్ గ్రామంలో జరిగే అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) నల్లగొండ జిల్లా 11వ మహాసభల కరపత్రం కట్టంగూర్ మండల పరిధి ఈదులూరు గ్రామంలోని కామ్రేడ్ బూరుగు అంజయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా కోశాధికారి గజ్జి రవి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా గజ్జి రవి మాట్లాడుతూ దేశంలో రైతు కూలీలా సమస్యల పరిష్కారంకై ఏ.ఐ.కే.ఎం.ఎస్ నిరంతరం పోరాటాలను నిర్వహిస్తూందని అన్నారు. దేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలు చేస్తుందని, రైతు,కూలీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి కార్పొరేట్ అనుకూలంగా చట్టాలను చేస్తుందన్నారు. దేశానికి అధికార మార్పిడి జరిగి డెబ్బై ఏండ్లు గడుస్తున్నా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదన్నారు. కూలీల శ్రమకు తగిన వేతనం నేటికీ అందడం లేదని దుయ్యాబట్టారు. రైతు పండించిన పంటకు రైతే గిట్టుబాటు



ధర నిర్ణయించే రోజుకోసం ఏ.ఐ.కే.ఎం.ఎస్ పోరాడుతున్నదన్నారు. అందులో భాగంగా ఈనెల 22న శాలి గౌరారం మండలం ఇటుకల పహాడ్ గ్రామంలో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం నల్లగొండ జిల్లా 11వ మహాసభల ను జయప్రదం చేయాలనీ, ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి రైతు కూలీ ప్రతినిధులు హాజరువుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేయంఎస్ నాయకులు బూరుగు సత్యనారా యణ, గంగన బోయిన వీరాంజనేయులు, ్రదడెంపెల్లి చంద్రయ్య, నిమ్మనగూడ రాములు, అంజయ్య, ఉయ్యాల పాపయ్య, గద్దపాటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




# నాసా స్పేస్ కాంటెస్ట్‌లో న్యూవిజన్ విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్, ప్రభాత వార్త. ఏప్రిల్ 18,



నకిరేకల్ పురపాలికలోని న్యూవిజన్ హైస్కూల్ విద్యార్థులు జాతీయ వైమానిక మరియు అంతరిక్ష పరిపాలన సంస్థ (నాసా) నిర్వహించిన స్పేస్ కాంటెస్ట్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. 8వ, 9వ తరగతుల విద్యార్థులు నాలుగు గ్రూపులుగా ఏర్పడి ఎర్త్ అబ్జర్వేషన్ సిస్టమ్, ట్రాపిస్ట్ 1, గ్రీన్ స్పేసెస్, ఇంటర్ స్టెల్లార్ అంశాలపై ప్రాజెక్టులను సైన్స్ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో రూపొందించి నాసాకు పంపించారు. వీటిలో ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక కాగా, ప్రతిభ కనబర్చిన 31 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. అశోక్ కుమార్ తెలిపారు. ఈ విజయాన్ని పాఠశాల గర్వకారణంగా భావిస్తూ విద్యార్థులను యాజమాన్యం, తల్లిదండ్రులు అభినందించారు.

# కట్టంగూర్ హైవే పై చలివేంద్రం ప్రారంభం

కట్టంగూర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త,



కట్టంగూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై నల్లగొండ బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాష్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణీ కులకు మంచినీటి కొరకు ఇబ్బంది కలగవద్దన్న ఉద్దేశ్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చలివేంద్రాన్ని ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, ఏనుగు సైదులు, ముషం లావణ్య ఉమేష్, యర్కల శశిధర్, అయితగోని సైదమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది చిత్తలూరు జానకి రాములు, కాపుగంటి శ్రీనివాస్, కానుగు వెంకన్న, ఎరుకల సత్తయ్య, ఎలగందుల భాలచంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపూర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీ ని గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్ శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ మోహన్ రెడ్డి, ఏపీసీ చైర్‌పర్సన్ పద్మ, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు గరిషె అంజయ్యలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం బడిబాట ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి వారు ఇంటింటికి వెళ్లి పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను తల్లి దండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, కార్య క్రమాలను వివరించారు. పాఠశాలలో నాణ్యమైన విద్య, ఉచితంగా పాఠ్య, నోట్ బుక్స్, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం అందిస్తోందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అల్పాహారంతో పాటు విద్యార్థులకు 21 రకాల వస్తువులతో కూడిన కిట్లను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. డిజిటల్ తరగతి గదులు, విశాలమైన ఆటస్థలం, సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం, శుద్ధి చేసిన తాగునీటి వసతులు ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# నార్కట్‌పల్లి లో బిఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావు పర్యటన

నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 18

నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి మరియు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఈ నెల 19వ తేదీ రాత్రి 8:30గంటలకు నార్కట్‌పల్లికి రానున్నారు. నకిరేకల్ మాజీ శాసనసభ్యుడు చిరుమర్తి లింగయ్య జన్మదినం సందర్భంగా ముందస్తు శుభాకాంక్షలు తెలియజేయనున్నారు. కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించబడుతుంది. ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మరియు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పెద్ద ఎత్తున హాజరయి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# గంగాదేవి-లింగమంతుల స్వామి పండుగకు సన్నాహాలు

**: పారిశుధ్య కార్యక్రమాలు, దేవాలయ అభివృద్ధి పనుల పరిశీల**



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 18** నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి పట్టణంలో యాదవ సోదరుల ఆధ్వర్యంలో జరగబోయే శ్రీశ్రీశ్రీ గంగాదేవి లింగమంతుల స్వామి పండుగకు ముందస్తు సన్నాహాలు ఘనంగా కొనసాగుతున్నాయి. పండుగ సందర్భంగా దేవాలయాల పరిసరాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి, ప్రాంతాన్ని శుభ్రంగా తీర్చిదిద్దారు. అదే విధంగా, నార్కట్‌పల్లి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధి పనులను కూడా పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ ప్రముఖులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొని తమ వంతు సహకారం అందించారు. పండుగను శాంతియుతంగా, వైభవంగా నిర్వహించేందుకు స్థానికులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి సి హెచ్ . రవి కుమార్ పాల్గొని పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు.

# కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 18,



నకిరేకల్ మండల కేంద్రంలో శనివారం తెలంగాణ జాగృతి అధినేత కల్వకుంట్ల కవిత నాయకత్వంలో త్వరలో ఆవిర్భవించనున్న కొత్త రాజకీయ పార్టీకి సంబంధించిన ఆవిర్భావ సభ వాల్ పోస్టర్లను సంఘం రాష్ట్ర నాయకుడు, దళిత్ జస్టిస్ ఫోరం చైర్మన్ మేడి నరేష్ శనివారం సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు ప్రత్యామ్నాయంగా కొత్త శక్తిగా కల్వకుంట్ల కవిత పార్టీ అవతరించబోతుందని తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో మార్పు కోసం ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని, ఆ దిశగా ఈ పార్టీ కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. అలాగే రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని, పలువురు ప్రస్తుత, మాజీ ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని, వారు కల్వకుంట్ల కవితకు మద్దతు తెలుపుతూ తమతో కలసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ నెల 25న జరగనున్న పార్టీ ఆవిర్భావ సభకు నకిరేకల్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సీనియర్ నాయకులు మాధవక్క, స్వర్ణలత, కమలమ్మ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బేటీ బచావో-బేటీ పడావో అవగాహన కార్యక్రమం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 18** నార్కట్‌పల్లి మండలంలోని మాండ్రా జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో బేటీ బచావో-బేటీ పడావ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో సామాజిక అవగాహన పెంపొందించేందుకు పలు అంశాలపై చర్చలు, సూచనలు చేపట్టారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నివారణ, సోషల్ మీడియా వినియోగం, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం ప్రాముఖ్యత, విద్య అవసరం వంటి కీలక విషయాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాలికల భవిష్యత్తు అభివృద్ధికి విద్య ఎంత అవసరమో వివరించారు. కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా, ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రధమ, ద్వితీయ బహుమతులను పాఠశాల ప్రిన్సిపాల్ మధు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ సూపర్వైజర్ సరిత, అంగన్వాడీ టీచర్లు సువర్ణ, అరుణ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# రబీ ధాన్యం సేకరణ మార్గదర్శకాలను పాటించడంలో రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాలి

రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి .





**నల్గొండ ప్రతినిధి. ప్రభాతవార్త. ఏప్రిల్ 18** శనివారం ఆయన నల్గొండ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, రైతు సంఘాల ప్రతినిధులు ,ధాన్యం సేకరణ అధికారులతో సమీక్ష నిర్వహించారు . రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా లేని విధంగా రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, రైతుబంధు, రైతు బీమా తో పాటు, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది , అందువల్ల ధాన్యం కొనుగోలులో ఎట్టి పరిస్థితులలో రైతుని ఇబ్బంది పెట్టడానికి వీలు లేదని అన్నారు.అధికారులు,ప్రజా ప్రతినిధులు, మిల్లర్లు అందరూ రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎఫ్ సి ఐ నిబంధనల ప్రకారమే ధాన్యం కొనుగోలు నిర్వహించడం జరుగుతున్నదని, అయితే రైతుకు, మిల్లర్లకు ఎలాంటి సంబంధం ఉండదని, కొనుగోలు కేంద్రానికి రైతుకు మాత్రమే సంబంధం ఉంటుందని, ఈ విషయంలో రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకూడదని కోరారు. తాలు, తరుగు వంటి సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల ద్వారా చర్చించి పరిష్కరించుకోవాలని ఆయన మిల్లర్ల కు సూచించారు. ధాన్యం సేకరణ కేవలం సీజన్లో మాత్రమే ఉంటుందని, ఇది అందరి బాధ్యత అని, ధాన్యం కొనుగోలు జరిగినన్ని రోజులు అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు.రైస్ మిల్లర్లకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. రైతులు కూడా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు. హరిత విప్లవం తర్వాత పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నందున ప్రతి సంవత్సరం సమస్యలు పెరుగుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ పంటల వైపు మళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,, రైతు కమిషన్ మెంబర్ సెక్రెటరీ గోపాల్ మాట్లాడారు. సమావేశం ప్రారంభ మైన వెంటనే రెవెన్యూ. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఈ యసంగి లో 5,58,000 ఎకరాలలో వరి పంట సాగు చేయడం జరిగిందని, ఇందులో 3,80,000 ఎకరాలలో దొడ్డు ధాన్యం, లక్ష 70 వేల ఎకరాలలో సన్న ధాన్యం సాగు చేశారని, మొత్తం 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ కు వస్తుందని అంచనా వేయడం జరిగిందని, ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా 439 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని, గత సంవత్సరంతో పోలిస్తే 136 కేంద్రాలు అధికంగా ప్రతిపాదించామని,ఇప్పటివరకు 330 కేంద్రాలు ప్రారంభించి 50 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు అయిన వెల్లడించారు. మిల్లర్లు సమస్య వల్ల అన్లోడ్ కొంచెం ఆలస్యమైందని, శుక్రవారం చర్చల అనంతరం ఈ సమస్య పరిష్కారం అయిందని, ఇక అన్లోడ్ వేగవంతం అయ్యేందుకు ఆస్కారం ఉన్నట్టు ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలన్ని కల్పించాం ,అనంతరం చైర్మన్ కోదండ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ధాన్యం సేకరణలో ఎవరు రైతులను ఇబ్బంది పెట్టకూడదు అన్నది తమ ఉద్దేశమని ,అందువల్ల ప్రతి ఒక్కరూ రైతుకు సహకరించి సజావుగా ధాన్యం సేకరణ జరిగేలా చూడాలని కోరారు ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు పై చర్చించారు. ప్రభుత్వం ధాన్యం సేకరణ విషయంలో జారీచేసిన నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తే భవిష్యత్తులో రైతుకు మేలు కలుగుతుందని, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు మిల్లర్లకు సంబంధం లేకుండా చూసుకోవాలని, తరుగు, తేమ పేరిట రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే నిర్ణయం తీసుకోవాలని చైర్మన్ చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ భూభారతి పెండింగ్ దరఖాస్తులు, సాదా బైనామాల వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా అడిగి తెలుసు కున్నారు. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ మార్చి 15 వరకు భూభారతి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాం .ఆదర్శ రైతు రామిరెడ్డి ,రైస్ మిల్లర్ల సంఘం మిర్యాలగూడ కార్యదర్శి శ్రీనివాస్, నల్గొండ కార్యదర్శి భద్రాద్రి రాములు, మిల్లర్ల సమస్యలను సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు

నల్లగొండ వార్త

## తాలు పేరుతో తరుగు దోపిడికి తెరలేపిన మిల్లర్లు

**నల్గొండ రూరల్ ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** నల్గొండ నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన మిల్లులు తాలు పేరుతో ధాన్యం దిగుమతికి నిరాకరించడంతో రోజుల తరబడి మిల్లుల వద్దనే ధాన్యం లారీలతో పడిగాపులు కాయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని కనగల్, తిప్పర్తి, నల్గొండ మండలాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లో కొనుగోలు జరగక లోడింగ్ చేసిన లారీలు దిగుమతి కాక కాంట బెట్టిన బస్తాలు ధాన్యం రాశులు కొనుగోలు కేంద్రాల్లో మూలుగుతున్నాయని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇస్తుందని గొప్పలు చెబుతున్న కొనుగోళ్ల నిర్వహణలో తరుగు విషయంలో ప్రభుత్వం యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు.మిల్లులకు వెళ్లిన ధాన్యం లారీలు రోజుల తరబడి అక్కడే వేసి ఉండాల్సి వస్తుండడంతో కాంటాలు కాకా కొనుగోళ్ల కోసం రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తుందని రైతులు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నేరుగా రైతుల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర అందించాలని ప్రభుత్వ ఆలోచనలకు మిల్లర్లు గండి కొడుతున్నారు. రైతులు ధాన్యం కోత కోసి సుమారు నెల రోజులు కావస్తున్న నియోజకవర్గంలోని ఆయా కొనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేసిన మిల్లర్లు ధాన్యం కొనుగోలు మాత్రం తాలు పేరుతో కొర్రీలు పెడుతూ ఒక్క క్వింటాలుకు 2 నుండి 4 వరకు తరుగు తీస్తూ ఒక్కో లారీ నుండి 4 క్వింటాల నుండి 10 క్వింటాళ్ల వరకు తాలు ఉందని కటింగ్ చేస్తూ రైతులను నిండా ముంచుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించి రైతుల కొనుగోలు వేగవంతమయ్యేలా, దోపిడీకి అక్రమాలకు పాల్పడుతున్న మిల్లులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## నల్గొండలో అరైవ్ అలైవ్ చివరి రోజు ఘనంగా నిర్వహణ

99 ప్రణాళికలో భాగంగా గడియారం సెంటర్‌లో భారీ అవగాహన

**నల్గొండ టౌన్ ఏప్రిల్ 18, ప్రభాత వార్త:** నల్గొండ పట్టణంలోని టూ టౌన్ పోలీస్, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో వాహనదారులకు ప్రత్యేక సూచనలు, చివరి రోజు చలాన్లు కాదు.. చైతన్యమే లక్ష్యంగా పోలీసులు వినూత్న కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ లేకపోతే ఇంటికి చేరినా... జీవితానికి గ్యారంటీ లేదని, రోడ్డు ప్రమాదాల్లో పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల భావోద్వేగ ప్రసంగాలు, మా పిల్లల పరిస్థితి మరెవరికీ రాకూడదు...అంటూ కన్నీటి విజ్ఞప్తి చేశారు.ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య మాట్లాడుతూ..ప్రమాదం ఎప్పుడు వస్తుందో తెలియదని, జాగ్రత్తే ప్రాణరక్షణ అని డ్రంక్ అండ్ డ్రైవ్ వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అవగాహన కల్పించారు .వాహనం నడుపుతూ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రాణాంతకమని, సెల్‌ఫోన్‌లో మాట్లాడటం, మెసేజ్ చేయడం వల్ల ఒక్క క్షణం నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని సూచనలు, ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, ట్రిపుల్ రైడింగ్‌పై ప్రత్యేక హెచ్చరికలు చేశారు.ఎస్సై సైదులు మాట్లాడుతూ.. ఆటో, టాక్సీ డ్రైవర్లు, బైక్ రైడర్లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జీబ్రా క్రాసింగ్ వినియోగం, రోడ్డు దాటే నియమాలపై ప్రజలకు డెమో ద్వారా వివరించామని విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు హెల్మెట్ సందేశం చేరవేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై విజయభాయి, పోలీసులు, వాహనదారులు, పాదాచారులు విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.



## సంక్షేమ వారోత్సవాన్ని" నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త. ఏప్రిల్ 18** శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవం" పై హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఇదే విషయంపై సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వ హించేందుకు షెడ్యూల్ రూపొందించాలని చెప్పారు. ముఖ్యంగా అన్ని సంక్షేమ విద్య సంస్థల విద్యార్థులకు క్విజ్, డిబేట్, డ్రాయింగ్ , పెయింటింగ్ నిర్వహించాలని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలలో పెయింటింగ్ . వేయించాలి ఈ నెల 20న అన్ని సంక్షేమ విద్యాసంస్థల్లో కిచెన్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని,కిచెన్ క్లీనింగ్ పై ప్రతిజ్ఞ చేయించాలన్నారు. రిపేర్లకు సంబంధించి అంచనాలతో సహా సోమవారం లోపు వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వినూత్నంగా అన్ని సంక్షేమ విద్యాసంస్థల్లో సోలార్ ఏర్పాటు, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ ఏర్పాటుకు ప్రయత్నం చేయాలన్నారు. అలాగే విద్యార్థులలో నైపుణ్యాల అభివృద్ధిలో భాగంగా కెరీర్ కౌన్సిలింగ్ కు సంబంధించి కార్యక్రమాలు చేపట్టాలని, వారం రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల ఫోటోలను ఎప్పటికప్పుడు పంపించాలని ప్రతిరోజు 3 గంటల లోపు పంపించాలని, వచ్చే సంవత్సరం విద్యార్థుల యూనిఫామ్ కోసం ఇప్పుడే కొలతలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సంక్షేమ వారోత్సవాల్లో స్థానిక సర్పంచ్,ఇతర ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ సంక్షేమ వారోత్సవంలో భాగంగా నిర్వహించే రోజువారీ షెడ్యూల్‌ను వివరించారు: ఏప్రిల్ 20 న అన్ని వెల్ఫేర్ విద్యాసంస్థల్లో వంటశాలలు, శానిటేషన్ పై సమగ్ర శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించాలి. అధికారులు విద్యాసంస్థలను సందర్శించి పరిశుభ్రత ప్రమాణాలను పరి శీలించాలి.ఏప్రిల్ 21 న వెల్ఫేర్ విద్యార్థుల కోసం క్విజ్, డిబెట్, చిత్రలేఖనం వంటి పోటీలతో టాలెంట్ ఫెస్ట్ నిర్వహించి సృజనాత్మకతను, మేధస్సును ప్రోత్సహించాలి. ఏప్రిల్ 22 న హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతులపై దృష్టి పెట్టి అంచనాలు సిద్ధం చేసి, తగిన అనుమతులు తీసుకుని, వేసవి సెలవుల్లో పనులను పూర్తి చేయాలి.ఏప్రిల్ 23 న తల్లిదండ్రులుఉపాధ్యాయుల సమావేశాలు (శిగిల్బి) నిర్వహించి ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించాలి. విద్యా ప్రతిభను ప్రోత్సహించాలి. ఏప్రిల్ 24 న యువత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి, ఉపాధి అవకాశాలను పెంపొందించే ప్రభుత్వ పథకాలను వివరించాలి. ఏప్రిల్ 26 న రాష్ట్రవ్యాప్తంగా అన్ని హాస్టళ్లలో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో "బడి బాట" కార్యక్రమం నిర్వహించాలి. జిల్లా కలెక్టర్లు ప్రతి కార్యక్రమం అమలు ను క్షుణ్ణంగా పర్యవేక్షించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించాలని సూచించారు. ప్రజాప్రతినిధులను అన్ని కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయాలని, తద్వారా విస్తృత ప్రచారం, పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వ ప్రాధామ్య పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొం దించాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, సిపిఓ శ్రీనివాస్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ ,మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, రెసిడెన్షియల్ పాఠశాలల ఆర్ సి ఓ లు, తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం పోరుబాటలో సమస్యల పరిశీలన



**రామన్నపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

సిపి.ఎం పోరుబాట కార్యక్రమం లో భాగంగా శనివారం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ సమస్యలపై పరిశీలన జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి.పి.ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెల్లల పెంటయ్య హాజరై మాట్లాడారు. రామన్నపేట పేరుకే మేజర్ గ్రామపంచాయతీగా అభివృద్ధి చెందుతుందని ప్రకటించుకోవడం తప్ప కనీసం పారిశుద్ధ కార్యక్రమాలు చేయడానికి కూడా పాలకులు నిరక్ష ్యల్లి వహిస్తున్నారని ఆరోపించారు. కనీసం వారానికి ఒకసారి మురికి కాలువలో బ్లీచింగ్ వేసే పరిస్థితి లేదని, అసంపూర్తిగా మురికి కాలువ నిర్మించడం వలన మురికి నీరు చేరి ఇండ్ల పక్కన దోమలు, ఈగలు, పందులకు నిలయమై ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 ఏళ్ల క్రితం వేసిన సిసి రోడ్లపై ఉన్న మోరీలు ధ్వంసమై ద్విచక్ర వాహనాలు అందులో పడి ప్రమాదాలు జరుగుతున్నాయని, హరిజనవాడ నుండి అలీ సాబ్ గుట్టకు వెళ్లే ప్రధానమైన నీటి సరఫరా మెయిన్ లైన్ పలగడం వలన వాటర్ లీకేజ్ అయ్యి పెద్ద ఎత్తున నీరు చేరి దుర్గంధమై కంప చెట్లు పెరిగి పందులకు, విష సర్పాలకు నిలయంగా మారిందని తెలిపారు. అక్కడక్కడ ఏర్పడిన గుంతలలో పందులు పడి చనిపోయి దుర్వాసనతో వీధిలోని ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, అంతేకాకుండా చేతి పంపుల మరమ్మతుల పేరిట ఊడబీకి స్పేర్ పార్ట్స్ పక్కన పడేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప పూర్తిగా రిపేరు చేయకుండా నిరక్ష ్యల్లి వహిస్తున్నారని ఆయన అన్నారు. పడవేసిన విడిభాగాలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినా పట్టించుకునే నాధుడే లేడని ఆరోపించారు. రానున్న ఎండాకాలం దృష్ట్యా చేతి పంపులు మరమ్మతులు చేయించడం లేదా మోటారు బిగించాలని వారు కోరారు. పట్టణ వ్యాప్తంగా ఉన్న సమస్యలపై సిపిఎం పార్టీ పట్టణ కమిటీ పక్షాన ఎన్నిసార్లు గ్రామపంచాయతీకి విన్నవించుకున్నా ఫలితం శూన్యం అని వాపోయారు. రామన్నపేట పట్టణ సమస్యలు పరిష్కారం చేయనట్లయితే గ్రామపంచాయతీ, ఎంపీడీవో ఆఫీస్ల, ముందు ధర్నాలు నిర్వహించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, సీనియర్ నాయకులు ఆముద ఆంజనేయులు, భావాండ్లపల్లి సత్యం పల్లె సత్యం, రాసాల రమేష్, గొరిగే మల్లేశం, బండారు రాకేష్, మునుకుంట్ల రాణి, సిద్ధమ్మ, పర్స అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## అన్ని దానంలో కన్నా భూదానమే గొప్పది

**ప్రపంచంలోనే పోచంపల్లికి ప్రత్యేక గుర్తింపు :**

**భూదానోద్యమంతో 48 లక్షల ఎకరల భూమి సేకరణ : 100 ఎకరాల భూమి దానం చేయడంలో వెదిరే రామచంద్రారెడ్డి గొప్పవ్యక్తి**

**తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్18, ప్రభాతవార్త:**

ప్రపంచంలోనే భూదాన్ పోచంపల్లికి ప్రత్యేక గుర్తింపు కలిగి ఉన్నదని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు, శనివారం మున్సిపల్ కేంద్రంలోని భూదానోద్యమానికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భూదాన ఉద్యమ వజ్రోత్సవాల భాగంలో ప్రథమ భూదాత వెదిరే రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహ ప్రారంభోత్సవంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు, అనంతరం భూదానోద్యమం 75వ వజ్రోత్సవాలలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ... మహాత్మా గాంధీ ప్రియ శిష్యుడైన ఆచార్య వినోబాభావే పోచంపల్లిలో దళిత వాడలో పర్యటించిన క్రమంలో అక్కడ ఉన్న పేద ప్రజలు వినోబా భావే తో మాకు వ్యవసాయం చేసుకోవడానికి గుంట భూమి కూడా లేదు అని భూమి ఉంటే వ్యవసాయం చేసుకొని జీవిస్తామని తెలియజేయడంతో వెంటనే భూస్వామి



అయినా వెదిరే రామచంద్రారెడ్డి నీ సంప్రదించగా 100 ఎకరాల భూమి వినోబాభావేకు అందజేయడంతో వెంటనే దళితులకు భూమి దానం చేసి గొప్ప మనసును చాటుకున్నారు, ఈ యొక్క భూదాన స్ఫూర్తితో వినోబాభావే 48 లక్షల ఎకరాల భూమి సేకరించి పేదలకు దానం చేయడంలో ఎంతో కృషి చేశారు, అన్ని దానముల కన్నా భూదానమే గొప్పదని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సర్వోదయ మండలి అధ్యక్షులు వెదిరే అరవింద్ రెడ్డి, తెలంగాణ సర్వోదయం మండలి అధ్యక్షులు తూర్పునూరు కృష్ణగౌడ్, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఢిల్లీలో జరుగుతున్న కార్యక్రమాలకు హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, జిల్లాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, ముఖ్యంగా యాదాద్రిభువనగిరి జిల్లాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై విప్ బీర్ల అయిలయ్య ముఖ్యమంత్రితో విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. ఆలేరు నియోజకవర్గంలో సాగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని ఆయన సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు విధానంపై ముఖ్యమంత్రి వివరణ ఇచ్చినట్లు తెలిసింది. రాష్ట్రాన్ని అభివృద్ధి



దిశగా తీసుకెళ్లడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ ఢిల్లీ పర్యటనలో ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా పాల్గొన్నారని తెలుస్తోంది. రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మొత్తానికి ఈ భేటీ ద్వారా రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చ జరగడం, జిల్లాకు సంబంధించిన సమస్యలు సీఎం దృష్టికి వెళ్లడం స్థానిక ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## అడ్డగూడూరులో చలివేంద్రం ప్రారంభం

**అడ్డగూడూరు, ఏప్రిల్ 18:**

మండలంలోని అడ్డగూడూరు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ చౌరస్తాలో శనివారం సర్పంచ్ పూజారి వనజ సైదులు చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. వేసవి కాలంలో ప్రయాణికులు, గ్రామ ప్రజలు దాహార్తిని తీర్చుకునేందుకు చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో రాకపోకలు చేసే ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఈశ్వర్, ఉపసర్పంచ్ వరిగడ్డి లోకేష్, కార్యదర్శి నరేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.







## చలో తార్నాకకు తరలిన ఉద్యమకారులు

**రామన్నపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



తెలంగాణ ఉద్యమకారుల సమావేశం జరగనున్న తార్నాకకు మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు శనివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్. కే చాంద్ మాట్లాడారు. ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలం ఇవ్వాలని, 25 వేల రూపాయల పింఛన్ అందివ్వాలని, నిజమైన ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు 50 లక్షల రూపాయల మెడికల్ సౌకర్యం కల్పించాలని, ఉద్యమంలో పోరాటం చేసి మృతి చెందిన వారి కుటుంబాలను గుర్తించి ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్, మండల ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి ఇమామ్, గడ్డం యాదగిరి, మందడి రవీందర్ రెడ్డి, మధెగల నరసింహ, కొండ మల్లేష్, కైరం కొండ సంతోష్, వంగాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ నిర్ధారణ శిబిరం

**బీబీనగర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా క్షయ నిర్ధారణ శిబిరాన్ని సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి మోనిక రెడ్డి మాట్లాడుతూ ఎవరికైనా టిబీ లక్షణాలు ఉన్నట్లయితే సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే పూర్తిగా తగ్గిపోతుందని తెలిపారు. సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. 2026 చివరి నాటికి భారతదేశం నుండి టీబీని పూర్తిగా నిర్మూలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ పావని, సూపర్వైజర్ ప్రభాకర్, ఆరోగ్యమ్మ, శాంతా కుమారి, పద్మజ, భాస్కర్, కవిత, వసంత, విజయ, ఉషా పాల్గొన్నారు.

## వెల్దేవి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

**అడ్డగూడూరు, ఏప్రిల్ 18 ప్రభాత వార్త:**



అడ్డగూడూరు మండలం వెల్దేవి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆగ్రామ సర్పంచ్ రాచకొండ రమేష్ యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో శనివారం అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామం నుండి హైదరాబాద్‌కు నైట్ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. సరైన రవాణా సదుపాయం లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని, దీనివల్ల ఆర్థికంగా, సమయ పరంగా నష్టాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యార్థం వెంటనే వెల్దేవి గ్రామానికి బస్సు సర్వీసు ప్రారంభించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బోడ యాదగిరి, బొమ్మగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ ని సన్మానించిన ప్రజా, కుల సంఘాలు

మిర్యాలగూడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:.

మిర్యాలగూడ పట్టణంలో ఈ నెల 14న ప్రభుత్వ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక చొరవతో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేసినందుకు శనివారం వివిధ కుల, ప్రజా సంఘాల నాయకులు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ని పూలమాలలు, శాలవా లతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ జాడీరాజు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, షెడ్యూల్ కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా



అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు తల కొప్పుల సైదులు, ముండ్ల గిరి కాంతయ్య, సర్పంచులు బెజ్జం సాయి, అందుగుల వెంకటయ్య, నాయకులు చేపూరి సత్యనారాయణ, బొప్పని నగేష్, మచ్చ ఏడుకొండలు, చిలుకూరి అభినయ్ నాయకులు తదితరులున్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడం శోచనీయం

మాడుగులపల్లి, ఏప్రిల్ 18ప్రభాత వార్త



చట్ట సభలలో మహిళా రిజర్వేషన్, రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ తో పాటు, ప్రతి పక్ష పార్టీలు మద్దతివ్వక పోవడం బాధాకరమని, భారతీయ జనతా పార్టీ, బీజేపీ మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి అన్నారు. దేశాన్ని పాలించే సామర్థ్యం మహిళలకు ఉందని, మహిళా రిజర్వేషన్ ను, కేవలం ఒక నినాదం గానే వాడుకుంటూ పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయని, చట్ట సభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుకు ప్రతిపక్ష నేతలు సహకరించని యెడల, రాబోయే రోజులలో, మహిళలు, ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. వారి వెంట బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి తదితరులున్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు పాటుపడాలి

మిర్యాలగూడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



రాజ్యాంగ నిర్మాత రిజర్వేషన్ల పితామహుడుడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు పాటు పడాలని మిర్యాలగూడ లైబ్రరియన్ వంటపాక శ్యాంసుందర్ అన్నారు. షెడ్యూల్ కులాలవారికి అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల ఆధారంగా ఉచిత వైద్య సీట్లు సాధించిన అన్నా చెల్లెలు లకపాక భరత్, లకపాక బృంద లు కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ ఆశయాల్లో ఒకటైన పే బ్యాక్ టు సొసైటీ అనే నినాదం మేరకు వారు చదివిన ఎంసెట్, నీట్ తదితర పుస్తకాలను లైబ్రరీ కి అందజేశారు. పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకి పుస్తకాలు అందుబాటులో ఉంచాలన్న ఆలోచన మేరకు సుమారు 2000 ల పుస్తకాలను మిర్యాలగూడ లైబ్రరీకి అందించినట్లు పేర్కొన్నారు. రిజర్వేషన్ల ద్వారా ఉన్నత స్థాయికి చేరిన ప్రతి ఒక్కరూ పే బ్యాక్ సొసైటీ లో భాగస్వాములై భవిష్యత్ తరాలను ఆదర్శంగా నిలుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లకపాక రాజు, భూ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలి

జాజిరెడ్డిగూడెం (అర్వపల్లి), ఏప్రిల్ 18 (ప్రభాత వార్త):



రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్ సూచించారు. శనివారం మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ పాశం కరుణాభాస్కర్ రెడ్డి, ఏపీఎం రాంబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా ప్రభుత్వ కేంద్రాలను వినియోగించుకోవాలని, తగిన ధర పొందేందుకు ఈ కేంద్రాలు ఉపయోగపడతాయని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘబంధం మండల అధ్యక్షురాలు బొడ్డు స్వప్న, ఉపసర్పంచ్ కోటమర్తి మేనకావెంకట్, జీపీఓ సంతోష్ రెడ్డి, సీసీలు యాదగిరి, నాగార్జున, కేంద్రాల నిర్వాహకులు పిట్టల రాంబాబు, రమేష్, స్వప్న, సుజాత, రైతులు తదితరులు పాల్గొన్నారు

## బాలల సంరక్షణ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

మిర్యాలగూడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



బాలల సంరక్షణ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. బాల్యవివాహాలు, అక్రమదత్తత, పోక్సో చట్టం పరిధితో పాటు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకై శిశు సంక్షేమ ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్లను శనివారం ఆయన ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం బాల్య వివాహాలను ప్రభుత్వం నిషేదించినట్లు పేర్కొన్న సబ్ కలెక్టర్ అక్రమదత్తత తీసుకున్నా ఆ దిశగా ప్రోత్సహించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆడేవిదంగా బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేయబడుతాయని హెచ్చరించారు. 14ఏండ్ల లోపు బాల బాలికలను పనిలో చేర్చుకోవద్దన్నాం కార్యక్రమంలో ఐ.సి.డి.యస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ రేఖల మమత, దామచర్ల ప్రాజెక్ట్ సీడీపీఓ చంద్రకళ, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు వెంకన్న, రమణి, మహేష్, సూపర్వైజర్లు హేమా దేవి, నాగమణి ,వాణి పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కవిత తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల ల బలోపేతానికి బడి బాట

మాడుగులపల్లి, ఏప్రిల్ 17ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాల ల బలోపేతానికి,శనివారం మండల కేంద్రం లో బడి, బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ వెంకటమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల బలోపేతమే లక్ష్యంగా, ప్రభుత్వ పాఠశాలల్లో,విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పిస్తుందని,విద్యార్థులకు ఆట, పాటలతో పాటు, నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే అందనుందని, మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాల పంపిణీ, రెండు జతల యూనిఫామ్ లు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఉచిత మెడికల్ చెకప్ లు, అనునిత్యం పర్యవేక్షణ తో, చక్కటి విద్యను అందించడం జరుగుతుందని, అందుకు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని మాట్లాడారు. వారి వెంట జిల్లా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## సైనిక్ స్కూలుకు ఆరవ తరగతి విద్యార్థి ఎంపిక

ఆత్మకూరు ఎం ఏప్రిల్ 18 ప్రభాతవార్త,



ఆత్మకూర్ ఎం మండల కేంద్రానికి చెందిన లోడి విశాంత్ కర్ణాటక రాష్ట్రంలో బీజాపూర్ సైనిక్ స్కూల్ కు ఆరవ తరగతి ప్రవేశానికి ఎంపికైనారు. పలు వురు కుటుంబ సభ్యులు అభినందించారు

## మిర్యాలగూడ వార్త



## మా వార్డులకు శుద్ధమైన తాగునీరు అందించండి

యువజన సంఘం అధ్యక్షులు దైద శ్రీనివాస్

మిర్యాలగూడ, ఏప్రిల్ 18. ప్రభాతవార్త:.



మిర్యాలగూడ పట్టణంలోని 34,35 వార్డులలో మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న త్రాగునీరు పచ్చని రంగుతో దుర్వాసనతో వస్తున్నాయని వాటిని ఫిల్టర్ చేసి శుద్ధమైన త్రాగునీరు అందించాలని శనివారం మున్సిపల్ డి ఈ వెంకటరమణ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దైద శ్రీనివాస్ మాట్లాడుతూ మా వార్డులలో మిషన్ భగీరథ ద్వారా కలుషితమైన త్రాగునీరు రావడంతో ప్రజారోగ్యం దెబ్బతింటుందని దీనిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఫిల్టర్ చేసిన త్రాగునీటిని అందించాలన్నారు. దీనిపై స్పందించిన డిఈ వెంటనే అవసరమైన చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉబ్బపల్లి శంకర్, దైద సాయినాథ్, శ్రీకాంత్, వెంకటేష్, అఖిల్, పవన్ తదితరులున్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణకే ఉచిత వైద్య శిబిరాలు

మిర్యాలగూడ, ఏప్రిల్ 18. ప్రభాతవార్త:.



గ్రామ పరిసరాల్లో వివిధ పరిశ్రమలు, కార్మాగారాలు మిల్లుల ద్వారా వ్యాపిస్తున్న కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున ప్రజా ఆరోగ్య పరిరక్షణకే ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి బొగ్గవ రపు కృష్ణయ్య అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో శనివారం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో శ్వాస కోశ, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. దీని కొరకు ఏఐ మిషన్ ద్వారా 72 మందికి ఎక్స్ రేలు తీయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్పి సంధ్య, ఏఎన్ఎం వినోద, హెల్త్ అసిస్టెంట్ వెంగళరావు, గ్రామ కార్యదర్శి పాక రాజశేఖర్ యాదవ్, ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో నిరసన

మిర్యాలగూడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడాన్ని నిరసిస్తూ శనివారం బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వన్ టౌన్ బీజేపీ అధ్యక్షులు బంటు గిరి, టూ టౌన్ బీజేపీ అధ్యక్షుడు పెద్ద బోయినవెంకటరమణ యాదవులు మాట్లాడారు. చట్ట సభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ లు కల్పించే రాజ్యాంగ సవరణ బిల్లును కాంగ్రెస్ సహా ప్రతి పక్ష పార్టీలు వ్యతిరేకించడం శోచనీయం అన్నారు. ప్రధాని మోదీ, పాలనలో మహిళల భాగస్వామ్యం పెంచేందుకు చేసిన కృషిని అడ్డుకున్న పార్టీలకు రాబోయే రోజులలో మహిళలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సాదినేని శ్రీనివాసరావు, బంటు సైదులు, ఎడ్ల రమేష్, పురుషోత్తం రెడ్డి, సజ్జల నాగిరెడ్డి, చిలుకూరు శ్యామ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడమే లక్ష్యం

**చింతలపాలెం ( ప్రభాత వార్త ) ఏప్రిల్ 18:**



గ్రామభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, ప్రజల భాగస్వామ్యంతో సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ కందుల రాం కోటిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం వీధుల్లో నూతన కరెంటు స్తంభాల ఏర్పాట్లు చేపట్టారు. అనంతరం కస్తూర్బా పాఠశాలను సందర్శించి, పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గదులలో దోమల నివారణ కోసం వెంటనే శానిటైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగాల పుల్లయ్య, షేక్ మైబెల్లి, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థిని కీర్తనకు సన్మానం

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ పట్టణం లో 14,15 వార్డుల పరిధి లోని తిలక్ నగర్ కు చెందిన నిమిష కవి కీర్తన ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో బైపీసీలో 440 మార్కులకు గాను 436 సాధించి రాష్ట్రస్థాయిలో 2 వ ర్యాంకును పొందింది. శనివారం మున్సిపాలి టీలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావులు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తిలక్ నగర్ ఎంపీపీఎస్, ముత్యాల మ్మ గుడి పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వి. రామతారక, 14,15 వా ర్డుల కౌన్సిలర్లు దగ్గు బా టి కవిత బాబురావు, కోలపూడి సుజాత చంటి, ఉపాధ్యాయ బృం దం కీర్తనను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. విద్యార్థి నికి రూ 5 వేలు అందించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లా డుతూ పేద కుటుంబంలో పుట్టి ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో రాష్ట్ర స్థాయి రెండో ర్యాంకు సాధించడం హుజూర్ నగర్ కే గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదిగే విధంగా కృషి చేయాలని కోరారు. పాఠశాల హెచ్ఎం వి రామతారక మాట్లాడు తూ గతం లో పాఠశాలలో ప్రాథ మిక విద్యను అభ్యసించిన కీర్తన బైపీసీ మొదటి సంవత్సరం 436 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి లో రెండవ ర్యాంకును సాధించటం ఎంతో అభినందనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జక్కుల మల్లయ్య, అమ ర్, చిట్టి పోతుల రమేష్ ఉపాధ్యాయినులు షర్మిల, కళావతి, తిరుపతి రావు. పద్మ. విజయ్. లచ్చిమల్ల నాగేశ్వర రావు, అలవాల ఉపేందర్, ఇర్మియ. బాల స్వామి, శీను కిషోర్, వాసంతి, లింగమ్మ త్రివేణి కుమారి, డేవిడ్, అఖిల్. పెద్ద వెంకన్న, జాన్ జాకుబ్ శాస్త్రి. బాయమ్మ, ఉపాధ్యాయ బృం దం, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

**మేళ్ళచెరువు ఏప్రియల్ 18 ప్రభాతవార్త**

స్థానిక శ్రీగోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వర స్వామి ఆలయాలలో శనివారం సంధర్భముగా శ్రీ విష్ణుసహస్రనామ పారాయణములు, కుంకుమార్చనలు, అభిషేకములు, ఆరాధనలు, హారతులు, దైవనామస్మరణభజనలు, గుడిసేవలు వివిధ పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరి నాధుని రంగభట్టరాచార్యులు, నరసింహాచార్యులు, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనక్రిష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషుతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాముడిపై ప్రకాష్ రాజు వ్యాఖ్యలు అభ్యంతరకరం

**పాలకీడు ఏప్రిల్,18, ప్రభాతవార్త**



హిందువులు దేవుడిగా కొలిచే రాముడిపై చలన చిత్ర నటుడు ప్రకాష్ రాజ్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు శనివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా పాలకవీడులో విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో.... దేవుడు అనేది మతం అనేది వ్యక్తిగత విషయమని ఏ మతాన్ని ఏ దేవుడినీ విమర్శించే హక్కు ఎవరికీ లేదని ప్రజలు తమకు నచ్చిన దేవుడిని మతాన్ని ఆరాధిస్తారని అది వారు హక్కు అని ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొంది భారతీయుల ఆరాధ్య దైవమైన రాముడు పట్ల వెకిలి మాటలు మాట్లాడడం సరి కాదని రాముడు వలసవాది అని రావణాసురుడి తోటలో పండ్లు దొంగిలించాడని ఇంత దిగజారుడు స్థాయి మాటలు మాట్లాడటం తగదని హిందూ దేవుళ్ళ పట్ల ఇలాంటి అభిప్రాయాలు కలిగిన వారిని చట్టాలు శిక్షించాలని ఎవరిదో మెప్పుకోసం మెహర్బానీ కోసం రాముడిని అవమానించాలని ప్రయత్నించడం క్షమించరాని నేరం అని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పురావృత కాకుండా ప్రకాశరాజ్ ని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక్క ప్రకాష్ రాజ్ ని మాత్రమే కాదు పరమత సహనం కోల్పోయి మతాల మధ్య వైరుధ్యాలు పెంచి మతాన్ని రాజకీయం కోసం వాడుకునే ప్రతి ఒక్కరిని సమాజం దూరంగా ఉంచాలని ప్రజాహితం కోరుకునే వారు సమాజ హితం కోరుకునేవారు సర్వమతాల పట్ల సహనం పాటించాలని ఆయన కోరారు.

## పాలకీడు ఉన్నత పాఠశాలలో గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకాలు

**పాలకీడు ఏప్రిల్,18, ప్రభాతవార్త**

పాలకీడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 14, సంవత్సరాల వయసు ఉన్న విద్యార్థినులకు గర్భాశయ క్యాన్సర్ నివారణ టికాలు వేయించడం జరిగింది. మండల వైద్యాధికారిని డా.సౌమ్య, 14, సంవత్సరాల వయసున్న బాలికలను పాలకీడు మండల పిహెచ్ సి లో పని చేస్తున్న ఏ యన్ యం లు ఆశావర్కర్లు మరియు సిబ్బంది సహాయం తో మండల విద్యాధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమక్షంలో గుర్తించిన బాలికలకు వ్యాక్సిన్ వేయడం జరిగింది. వ్యాక్స్ ఇంగ్లీష్ లో అనంతరం వారిని కొంత సమయం పాటు పాఠశాలలోనే పరిశీలనలో ఉంచి తదుపరి పంపించడం జరిగింది ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ మాత్రమే కాకుండా ఇతర 16,, రకాల క్యాన్సర్లను హెచ్పివి పీక నిరోధించే సామర్థ్యాన్ని కలిగి ఉందని మండలవైద్యాధికారి తెలియపరచాలని టీకాపై విద్యార్థులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించి వారికి అందించడం జరిగింది. సమాజంలో ప్రతి ఒక్కరు గర్భాశయ మరియు ఇతర క్యాన్సర్ల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని భావిభారత పౌరులైన విద్యార్థినులు ఇటువంటి టీకాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని మరియు తమ చుట్టుపక్కల వారికి టీకాపై అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సైదులు, శ్రీనివాస్ రెడ్డి స్వప్న సుభాషిని రెహమత్ ఉన్నీసా, నరేష్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

## మజ్జిగ కేంద్రం ప్రారంభం

**నేరేడుచర్ల ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని జాన్ పహాడ్ రోడ్డులో జగిని క్లాత్ స్టోర్స్ అధినేత జగిని సురేష్ శనివారం ఏర్పాటుచేసిన మజ్జిగ కేంద్రాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వేసేవి కాలంలో వేసవి తాపానికి స్థానికులకు, ప్రయాణికులకు దాహం తీర్చడానికి జెమిని క్లాత్ స్టోర్స్ యజమాని సురేష్ మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేసి పంపిణీ చేయడంఅభినందనీయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు రాచకొండ రామ్మోహన్ రావు, కొణతం నారాయణరెడ్డి, ఉప్పల కృపాకర్, మా శెట్ట మోహన్, వెంపటి వెంకన్న, గెల్లీ శ్రీనివాసరావు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## బార్అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రమణారెడ్డికి సన్మానం

**నేరేడుచర్ల ఏప్రిల్ 18 ప్రభాతవా ర్త**



హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రెడ్డి మల్ల వెంకట రమణారెడ్డి ని శనివారం నేరేడుచర్ల లో జిన్నా రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా పిసిసి అధికార ప్రతినిధి జిన్నారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బార్ అసోసియేషన్ కు55 ఇంచుల కలర్ టీవీ ను జిన్నా రెడ్డి ఫౌండేషన్ నుండి విరాళంగా అందజేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో జీన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లం శెట్లరమేష్ బాబు, కుంకు శ్రీనివాసరావు, రబ్బాని, సైదులు, కుంకు చిన్నయ్య, ధీరావత్ శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో బొమ్మల తయారీపై శిక్షణ

**నేరేడుచర్ల ఏప్రిల్ 18 ప్రభాతవా ర్త**



నేరేడుచర్ల మండలం పూలగం బండ తండ, మూసి ఒడ్డు తండాలలో ని అంగన్వాడీ కేంద్రాలలో శనివారంపోషణ పక్షంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లల తో వేస్ట్ మెటీరియల్ తో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి బొమ్మలు తయారు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాముఖ్యత ,లోప పోషణ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల ను తెలిపారు,పిల్లలకు కురుకు రేలు తినడం వల్ల కలిగే నష్టాల గురించి తెలియ చేశారు, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ , హెల్త్ అసిస్టెంట్ హరికృష్ణ మాట్లాడుతూ ప్రతిరోజు చిరుధాన్యాలను గుగ్గిలు వండి పిల్లలకి స్నాక్స్ రూపంలో అందించాలని , ప్రతిరోజు తినే భోజనం కలర్ ఫుల్ గా ఉండాలని అన్ని రంగులు శరీరానికి చాలా అవసరమని తెలిపారు ,ఈ కార్యక్రమంలో జగన తండా ఉపాధ్యాయులు జమీల, ఏఎన్ఎం జానమ్మ ,స్వరూప , అంగన్వాడి టీచర్లు శాంతి, సైదమ్మ ఆశ కార్యకర్త జ్యోతి గర్భవతులు, బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

# పొరపాట్లు లేకుండా గణన చేపట్టాలి

రాజాపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పగడ్బందీగా ఇండ్ల గణన లెక్కలు నిర్వహించాలని తహసీల్దార్ వల్లపు ప్రదీప్ సూచించారు. జనాభా లెక్కలు 2027 లో భాగంగా మొదటి దశ అయిన ఇండ్ల గణన కోసం ఎంపిక కాబడిన ఉపాధ్యాయుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమంను రాజాపేట మండల ఛార్జ్ ఆఫీసర్, తహసీల్దార్ వల్లపు ప్రదీప్ శనివారం ప్రారంభించి తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమం లో ఎంఈఓ చందా రమేష్, ఆర్ ఐ నర్సింహులు, ఏఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, రాజాపేట ప్రధాన ఉపాధ్యాయులు రాజు శిక్షణ ఇవ్వడానికి వచ్చిన ఫీల్డ్ ట్రైనర్స్ సత్తి రెడ్డి, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల విధులను తహసిల్దార్ వల్లపు ప్రదీప్ వివరించారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు కీలక బాధ్యతలు: సెల్ఫ్ ఎన్యుమరేషన్కు ముఖ్యమైన నిబంధనలు మండలంలో ఇంటింటి గణన ప్రక్రియ సర్వేకు సర్వం సిద్ధం చేస్తున్నారు. 23 గ్రామ పంచాయతీల పరిధిలో మే 11 నుంచి జూన్ 9 వరకు జనగణనలో భాగంగా ఇంటింటి గణన చేపట్టనున్నారు. ఇందుకోసం పరిపా లన మొత్తం అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని 10శాతం రిజర్వుతో కలుపుకొని ఎన్యు మరేటర్లను, పర్యవేక్షణ కోసం సూపర్వైజర్లను నియమిం చారు. ప్రతి సూపర్వైజర్ కు ఆరుగురు ఎన్యుమరే టర్లతో కూడిన యూనిట్ను ఏర్పాటు చేస్తారు. ఎన్యుమరేటర్లు ఒక్కొక్కరికీ సుమారు 300 ఇళ్ల (దాదాపు 800 జనాభా) గణన బాధ్యతను అప్ప జగిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఆద నపు ఎన్యుమరేటర్లను నియమించేందుకు కూడా అధికార యంత్రాంగం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసింది. వచ్చే ఏడాది అధికారిక జనగణన ఇప్రారంభం కానుండగా, ఈ



ప్రాథమిక గణన పను జలను జిల్లా అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇంటిం గణన నేపథ్యంలో శనివారం నుంచి మూడు రోజుల పాటు ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వనున్నారు.

**ఎన్యుమరేటర్ల బాధ్యతలు :**

ఇంటింటి గణనను కచ్చితంగా, పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు ఎన్యుమరేటర్లు అనుసరిం వాల్సిన పలు ముఖ్యమైన సూచనలు తహసిల్దార్ వల్లపు ప్రదీప్ వెల్లడించారు. ఖిఖిగణనకు ముందు ట్రైనింగ్లో పాల్గొని, యూజర్స్, మాన్యువల్ను అధ్యయనం చేయడం, అలాగే హెచ్ఎల్డీఓ మొబైల్ యాప్పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. కేటాయించిన హౌస్ లిస్టింగ్ బ్లాక్ (హెచ్ఎల్బీ)లోని ప్రతి భవనం, ప్రతి కుటుంబం, ప్రతి గృహాన్ని సందర్శించి వివరాలు సేకరించాలి. నెంబర్ లేని భవనాలకు నెంబర్లు కేటాయించి, యాప్లో ఉన్న మ్యాప్ ద్వారా హెచ్ఎల్బీ లే అవుట్ మ్యాప్ సిద్ధం చేయాలి. హెచ్ఎల్డీ యాప్ ద్వారా హౌస్ లిస్టింగ్ వివరాలు నమోదు చేసి, సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడీఈలు ధ్రువీకరించి, వివ రాలను నిరంతరం సింక్ చేయాలి. కేటాయించిన ప్రాంతంలో పూర్తి కవరేజ్ చేయడంతో పాటు వివ రాలను అప్లోడ్ చేసి, బ్లాక్ పూర్తయిందని సూపర్ వైజర్కు తెలియజేయాలి. సూపర్వైజర్ల బాధ్యతలు : ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షిస్తూ, గణన ప్రక్రియను మరింత సమర్థవంతంగా చేసేందుకు సూపర్ వైజర్లకు పలు బాధ్యతలు అప్పగించారు. భూభాగంలో హెచ్ఎల్బీ సరిహద్దులు, గుర్తింపు సూచనలు పరిశీలించి అవసరమైన మార్పులను సంబంధిత అధికారికి తెలియజేయాలి. మొత్తం సూపర్ వైజర్ సర్కిల్ను కవర్ చేసేలా లేఅవుట్ మ్యాప్ సిద్ధం చేయాలి. ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేస్తూ, సూపర్వైజర్ యాప్ ద్వారా ఎన్యుమరేటర్ల నమోదు చేసిన పర్యవేక్షిం డేటాను మానిటర్ చేయాలి. హెచ్ఎల్డీబీ విభజనలో ఎక్కడా గ్యాప్లు లేకుండా, పూర్తిగా కవరేజ్ అయ్యేలా దాలి. పేపర్ మోడ్లో వచ్చిన డేటాను సమయానుసారం వెబ్ పోర్టల్ లో నమోదు చేయాలి. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఎలా: 2027 జనగణనలో ప్రజలు ఆన్లైన్లో స్వతహాగా తమ వివరాలను నమోదు చేసుకునేందుకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ గైడ్లైన్స్ జారీ చేశారు. కేంద్రం అధికారిక పోర్టల్ ద్వారా 16 భాషల్లో దీనిని అందు బాటులో ఉంచింది. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ముఖ్యమైన నిబంధనలు అధికారిక ఎస్ ఈ .సెన్సస్ .జి ఓ వి .ఇన్ పోర్టల్లో మొబైల్ నెం బర్, ఓటీపీ ద్వారా నమోదు చేసుకోవాలి. ఎన్యు మరేటర్ ఇంటికి వచ్చే తేదీకి 15 రోజుల ముందుగా వివరాలు పూర్తి చేయాలి. కుటుంబ పెద్ద పేరు (మా ర్చడానికి వీలుండదు). అలాగే కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా కచ్చితంగా నమోదు చేయా లి. ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నెంబర్ ఉపయో గించాలి. ఎస్ఈఐడీ వివరాలు సమర్పించిన తర్వాత వచ్చే సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐటీ (ఎస్ఈ ఐడీ)ని జాగ్రత్తగా ఉంచుకోవాలి. ఆన్లైన్లో వివ రాలను నింపినప్పటికీ, ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఎస్ఈ ఐడీని చూపించి ఫామ్ వెరిఫికేషన్ చేయించుకోవాలి. ఈ విధానం జనాభా లెక్కల ప్రక్రియను వేగవంతం, సులభతరం చేస్తుం ది. ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చి సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేస్తారు.

## గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్



రాజాపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

రాజాపేట మండలం జాల గ్రామంలోని జాల సెయింట్ జెకారియస్ పాఠశాలలో యు .కే .జి, 5వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ శనివారం ఘనంగా నిర్వహించారు. సెయింట్ జెకారియస్ హై ..స్కూల్ కౌంట్ సంస్థ అధినేత బిషప్ జాన్ గొల్లపల్లి, డైరెక్టర్ ..డెక్స్టర్ తిమోతి జాన్ గొల్లపల్లి ల ఆధ్వర్యంలో జాల గ్రామంలోని సెయింట్ జెకారియస్ పాఠశాలలో పాఠశాల అకాడమిక్ కోఆర్డినేటర్ మన్నె వినయ్ కుమార్ అధ్యక్షతన యూకేజీ , 5 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందించా రు ..సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## మహిళా రిజర్వేషన్‌పై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు:

ఆలేరు, (ప్రభాతవార్త):



మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని బీజేపీ రాష్ట్ర నాయకుడు నీరటి చంద్రమోళి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును కాంగ్రెస్ పార్టీ పదేపదే అడ్డుకుంటోందని ఆరోపించారు. మహిళల పట్ల నిజమైన గౌరవం ఉంటే ఆ బిల్లుకు మద్దతు ఇవ్వాలని అన్నారు. గతంలో ఎన్నో సంవత్సరాలు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ మహిళల అభివృద్ధికి గణనీయమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు, ముఖ్యంగా ఉన్నత స్థాయి నాయకత్వం, మహిళా సాధికారతపై నిజమైన నిబద్ధత చూపలేదని పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ నేతలు కూడా ఈ బిల్లును అడ్డుకునేందుకు తరచూ ఢిల్లీకి వెళ్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. మహిళల సంక్షేమం కోసం నిజమైన కట్టుబాటు ఉంటే, మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ఆమోదించేందుకు కాంగ్రెస్ పార్టీ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కళ్యాణ్, యాదగిరి గౌడ్, కాంతి రవి, సారయ్య, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి.

ఆలేరు, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త):

విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ అన్నారు. శనివారం బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల ను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హాస్టల్‌లో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ఆహారం అందించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. భోజనంలో పోషకాహార విలువలు ఉండేలా జాగ్రత్తలు



తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. హాస్టల్‌లో ఉన్న వసతులను పరిశీలించి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కోమల్ల మోనిక హరీష్, పస్తం అంజనేయులు, జూకంటి సంపత్, జెట్ట నీరజ తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి హామీ జాబ్ కార్డుల నవీకరణ



తుర్కపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామంలో శనివారం ఉపాధి హామీ కూలీల జాబ్ కార్డుల అప్గ్రేడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దిరావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ కూలీల వివరాలను నమోదు చేసి కార్డులను అప్గ్రేడ్ చేసినట్లు తెలిపారు. ఎండల తీవ్రత దృశ్య కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ స్వాతి ,ఫీల్డ్ అసిస్టెంట్ పాముగల కరుణాకర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

## ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

తుర్కపల్లి ,ఏప్రిల్ 18ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఫెయిల్ అయిన, ఇంప్రూవ్మెంట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు

## జనన గణన ను పారదర్శకంగా నిర్వహించాలి



తుర్కపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

జనన గణన ను పారదర్శకంగా నిర్వహించాలని తహసిల్దార్ రవికుమార్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జననగణన కు సంబంధించి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ మంజూష రాణి, ట్రైనర్స్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు

తుర్కపల్లి ,ఏప్రిల్ 18 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలోని ఒకటి, రెండు అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం గర్భిణీలకు సామూహిక శ్రీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వరాజ్యం, సూపర్వైజర్ నాజీ మునిఫా, అంగన్వాడీ టీచర్లు పుట్ట సునీత, తోట భాగ్యలక్ష్మి, గర్భిణీ స్త్రీలు, విద్యార్థులు పాల్గొన్నారు

# కొనుగోలు వేగవంతం చేయాలి

ప్రతి ఇంటిని సర్వే నిర్వహించాలి .రీసర్వేతో భూములకు శాశ్వత పరిష్కారం.

.నూతనకల్, ..ఏప్రిల్ 18 (ప్రభాతవార్త):

ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గుల్లసింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ధాన్యాన్ని కాంటాలు వేసిన వెంటనే ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా ఉన్నత పాఠశాలలో జనగణన2027 శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. మొదటగా హౌస్ లిస్టింగ్ చేయాల్సి ఉన్నందున ఏ ఒక్క ఇల్లును కూడా వదలకుండా సిఎంఎంఎస్ పోర్టల్‌లో మొబైల్ అప్లికేషన్ ద్వారా నమోదు పూర్తి చేయాలని సూచించారు.తరువాత తహసీల్దార్ కార్యాలయంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికల భాగంగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రీసర్వే ద్వారా భూములకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. చట్టం 1923 ప్రకారం మండలంలోని తొమ్మిది గ్రామాల్లో రీసర్వే నిర్వహించినందున, సీలింగ్ భూమిలో దీర్ఘకాలంగా అనుభవదారులుగా ఉండి కొనుగోలు చేసిన రైతులకు పట్టాలు మంజూరు చేయడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు.రీసర్వే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా సర్వే అధికారులతో మాట్లాడి, సర్వేయర్లకు తగిన సూచనలు ఇచ్చినట్లు తెలిపారు.మండల పరిధిలోని ఎర్రబాడు గ్రామానికి చెందిన ఎల్లమ్మ 2009లో సర్వే నెంబర్ 92లో ఎకరం భూమిని కొనుగోలు చేసి, 2020లో సాదా దస్తావేజు క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ పట్టా రాలేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే ఫైల్‌ను ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు



# సూర్యాపేట వార్త



## జనగణకు ఎనిమినేటర్ లకు అవగాహన

తిరుమలగిరి ఏప్రిల్ 18 ప్రభాతవార్త



తిరుమలగిరి మునిసిపాలిటీలో16 వ భారత దేశ జనాభా గణన కార్యక్రమములో భాగంగా తిరుమలగిరి పురపాలక సంఘ పరిధికి చెందిన జనాభా గణనకు ఏనుమరేటర్లు మరియు సుపర్వైసర్లకు ట్రైనింగ్ కార్యక్రమం స్థానిక మోడల్ నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఛార్జ్ అధికారి మరియు మునిసిపల్ కమీషనర్, రామచంద్రరావు ఈ సందర్భంగా ఛార్జ్ ఆఫీసర్ మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ మూడు రోజులు నిర్వహిస్తామని, జనాభా గణన కార్యక్రమములో పరస్పర సహకారంతో జన గణన కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరారు. ప్రజలు సెల్ఫ్ ఏనుమరేషన్ ద్వారా జన గణన హౌస్ లిస్టింగ్ లో తేదీ.26. నుండి మే నెల తేదీ.10. వరకు నమోదు చేసుకోగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఐ శాంతయ్య తిరుమలగిరి, ఫీల్డ్ ట్రైనర్లు, ఏనుమరేటర్లు, కే అశోక్ రెడ్డి సత్తిరెడ్డి సూపర్వైసార్లు మరియు మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

తిరుమలగిరి ఏప్రిల్ 18 ప్రభాతవార్త.

తిరుమలగిరి మార్కెట్ యార్డులో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు శనివారం నాడు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని పిఏసిఎస్ ఐకెపి కేంద్రాల వద్ద విక్రయించాలని ఆయన సూచించారు ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటూ రైతులు రాజులు చేయడమే లక్ష్యంగా పండిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన చెప్పారు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతు పొందాలని ఆయన సూచించారు ఏ గ్రేడు 2389 బి గ్రేడ్ 2369 మద్దతు ధర పొందాలన్నారు దళారులను ఆశ్రయించవద్దని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి



నరేష్ మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పై నరేష్ మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జమిలాల్ పిఏసిఎస్ సీఈవో విజయ్ కృష్ణ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు భక్తుల శ్రీనివాస్ అయినా పోయిన మల్లయ్య తిరుమణి యాదగిరి కందుకూరి లక్ష్మయ్య ఫతేపురం సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం -బాలికల విద్యను ప్రోత్సహిద్దాం

.. జిల్లా సంక్షేమ అధికారి కే. నరసింహారావు

.సూర్యాపేట, ఏప్రిల్ 18 (ప్రభాత వార్త):

బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి బాలికల విద్యను ప్రోత్సహించాలని జిల్లా సంక్షేమ అధికారి కే. నరసింహారావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సహకారంతో రూపొందించిన బాల్య వివాహాల నిర్మూలన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్షయ తృతీయ వంటి పర్వదినాల్లో ముహూర్తాల పేరుతో జరిగే బాల్య వివాహాలను అరికట్టాలని, గ్రామస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 18 ఏళ్లలోపు బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, దోషులకు జైలు శిక్షతో పాటు జరిమానా



విధించబడుతుందని తెలిపారు.బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, తల్లి బిడ్డ ప్రాణాలకు ముప్పు కలిగించే అవకాశముందని వివరించారు. బేటీ బచావో బేటీ పఢావో, సుకన్య సమృద్ధి వంటి పథకాలను వినియోగించుకుని బాలికలను చదివించి ఉన్నత స్థానాల్లో నిలబెట్టాలని పిలుపునిచ్చారు.ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే చైల్డ్‌లైన్ 1098 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యులు, డీసీపీవో, ఎయిడ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

. 350 హెల్మెట్లను అందజేసిన సెవెన్ స్టార్ సోలార్ ఎంటర్‌ప్రైజెస్ ఎండి రావుల మల్లేష్.



సూర్యాపేట, ఏప్రిల్ 18 (ప్రభాత వార్త):

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని జిల్లా ఎస్పీ నర్సింహ సూచించారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఈ సూచనలు చేశారు. ఈ సందర్భంగా సెవెన్ స్టార్ సోలార్ ఎంటర్‌ప్రైజెస్ ఎండీ రావుల మల్లేష్, సుమారు రూ.2.5 లక్షల విలువ గల 350 హెల్మెట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు భద్రతలో హెల్మెట్ పాత్ర అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని సూచించారు.సామాజిక బాధ్యతతో హెల్మెట్లు అందజేసిన రావుల మల్లేష్‌ను ఎస్పీ అభినందించి శాలువాతో సన్మానించారు.

## చలివేంద్రం ప్రారంభం



తుంగతుర్తి. ఏప్రిల్ 18.(ప్రభాత వార్త)

మండల కేంద్రంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దొనకొండ రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం దొనకొండ విష్ణువర్ధన్ ప్రారంభించారు. ఈ చలివేంద్రాన్ని మండలంలో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో సీహెచ్.రాములు, దశరథ, సతీష్, శ్రీకాంత్, అయోధ్య, ప్రసన్న బాబు, యాకన్న, రమేష్, నవీన్, సోమయ్య, లోకేష్, రమేష్, చందు, సైదులు. రాంబాబు, మధుసూదన్ పాల్గొన్నారు.

## పార్లమెంటులో ఎంపి బిజేపి మాటలను ఖండిస్తున్నాం

తుంగతుర్తి. ఏప్రిల్ 18. ప్రభాతవార్త

పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్, పాకిస్తాన్ విభజనతో పోల్చుతూ మాట్లాడిన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ పార్టీనుంచి అతనిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలకు బీజేపీ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . ఆయనతోపాటు బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలో చేరిక

నూతనకల్... ఏప్రిల్ 18 ప్రభాత వార్త...



.మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాలుగో వార్డ్ నెంబర్ ఏర్పుల కిరణ్ తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో హైదరాబాద్ లోని తెలంగాణ భవనంలో శనివారం చేరినట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ మాజీ వైఎస్ ఎంపిపి జక్కి పరమేష్ గౌడ్ తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు నరేష్ అంజి మహేష్ వెంకన్న రేసు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## వడైవర్షన్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే కు వినతి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

పట్టణంలోని సాగర్ రోడ్ లో నిత్యం రద్దీగా ఉండే హనుమాన్ పేట, నాగార్జుననగర్ 21,22, 23,24 వార్డులకు సాయిబాబా గుడి ఆర్చి ఎల్ఐసి కార్యాలయం ముందు రోడ్డు కటింగ్ (సదుపాయం) లేనిచో కాలనీవాసులు ఇబ్బందులు పడతారని, సదుపాయం కల్పించాలని కోరుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కమిషనర్ శ్రీనివాస్ కు కాలనీవాసులు వినతి పత్రం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండీ ఇలియాస్,బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 21వ వార్డ్ కౌన్సిలర్ వెలుగు ఇందిరానాగరాజు, 22వ వార్డు కౌన్సిలర్ పద్మ శెట్టి పద్మ కోటేశ్వరరావు, 24వ వార్డ్ కౌన్సిలర్ తీరంశెట్టి సీత కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యామ్ లు మాట్లాడుతూ హైవే రోడ్డుపై కటింగ్ లేని పక్షంలో నాగార్జున నగర్



కాలనీ,వైష్ణవి అపార్ట్మెంట్స్, హనుమాన్ పేట, వాసవినగర్, శివాజీ నగర్, తదితర ఏరియాలకు వెళ్లే ప్రజలకు వాహనదారులకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందన్నారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్ క్రాసింగ్ ఇవ్వడం వల్ల కోదాడ జడ్చర్ల హెవీ వాహనాలు సాగర్ దేవరకొండ, హైదరాబాద్, గుంటూరు వెళ్ళే బస్సులు లారీలు అతివేగంగా వెళ్లడమే కాక దుమ్ము దూళితోపాటు ప్రమాదం జరగవచ్చునని వారు అన్నారు. సాయిబాబా గుడి ఆర్చి ఎల్ఐసి కార్యాలయం ఎదుట రోడ్డు కటింగ్ (సదుపాయం) ను ఖచ్చితంగా ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బంది తొలగించాలని వారు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు

## జనగణన ద్వారా సంక్షేమ పథకాలు అందరికీ

**సూర్యాపేట జిల్లా, జాజిరెడ్డిగూడెం (అర్వపల్లి), ఏప్రిల్ 18 (ప్రభాత వార్త)**

: ప్రజల సంక్షేమాభివృద్ధి కోసం, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు చేరవేయడమే లక్ష్యంగా ప్రభుత్వం 2027 జనగణన ప్రక్రియను ప్రారంభించిందని తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్ తెలిపారు. శనివారం అర్వపల్లిలోని పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మొదటి దశ గృహగణన, జనగణనపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన సమగ్ర సమాచారం సేకరించడం ద్వారా సంక్షేమ పథకాలను సరైన వారికి చేరవేయడం సులభమవుతుందని తెలిపారు. అధికారులు, ఉపాధ్యాయులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో ఎంఈఓ బాలు నాయక్, పాఠశాల హెచ్ఎం శ్రీదేవి, ఫీల్డ్ ట్రైనర్స్ వి. సైదులు, కేవీ సత్యనారాయణ, సూపర్వైజర్లు మధుకర్, డి. ఎల్లయ్య, కె. సీనయ్య, ఆర్. సైదులు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు

## జనగణన సమర్ధవంతంగా నిర్వహించాలి

**బీబీనగర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

జనగణన సమర్ధవంతంగా నిర్వహించేందుకు శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని, శిక్షణ అనంతరం జరిగే జనగణ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని బీబీనగర్ మండల కేంద్రంలో జన గణన మొదటి దశ శిక్షణ తరగతిలో ఆయన పాల్గొన్నారు. శిక్షణ ప్రక్రియను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 50 మంది ఎనిమరేటర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతులు




సోమవారం, మంగళవారం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ గార్లపాటి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోళ్లను సమర్ధవంతంగా నిర్వహించాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:జిల్లాలో రబీ 202526 వరిధాన్య కొనుగోళ్లు ఊపందుకున్న నేపథ్యంలో అధికారులు సమీక్షను మరింత కట్టుదిట్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు స్పష్టం చేశారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డితో కలిసి శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మిల్లర్లు, సంబంధిత అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని అన్ని ఐకేపీ , పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలకు రైతులు పెద్ద ఎత్తున ధాన్యం తీసుకువస్తున్నారని, ఈ నేపథ్యంలో మిల్లర్లు వెంటనే ధాన్యం లిఫ్టింగ్ చేపట్టాలని ఆయన ఆదేశించారు. ౖతులు అమ్మిన ధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం చెల్లింపులు నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా రబీ 202425 సీజన్‌కు సంబంధించిన (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీ గడువును ప్రభుత్వం



పొడిగించిన నేపథ్యంలో, పెండింగ్‌లో ఉన్న సరఫరాలను మిల్లర్లు తక్షణమే పూర్తి చేయాలని భాస్కర్ రావు సూచించారు. సివిల్ సప్లైస్‌కు బియ్యం సరఫరా ఆలస్యం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులకు అనుకూల వాతావరణంలో కొనుగోళ్లు సాగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హరికృష్ణ, రైస్ మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న పిఆర్సిని ప్రకటించాలని వినతిపత్రం

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మిక పెన్షనర్లకు, పెండింగ్లో ఉన్న పిఆర్సిటి వెంటనే ప్రకటించాలని కోరుతూ తహసిల్దార్ లావణ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడారు జాయింట్ యాక్షన్ కమిటీ టీజీ జేఏసీ పిలుపుమేరకు శుక్రవారం నాడు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో వినతి పత్రంలో డిమాండ్లను పేర్కొన్నారు. ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లకు ఆరోగ్య కార్డులు ,మంజూరు చేయాలని ,కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ పసివుద్దీన్, ఆర్ ఐ లు మల్లికార్జున్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, సోమయ్య, అశోక్ రెడ్డి, సునీత, స్వామి, ఉపాధ్యాయులు రవి, వెంకటరామిరెడ్డి శ్రీనివాస్, మురళి ,లింగస్వామి, గీతారాణి, శ్రీను, రవీందర్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు






## జన గణన పై సూపర్వైజర్, ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం

**పెద్దవూర ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో జనాభా లెక్కలకు సంబంధించి ఎన్యూ మరేటర్, సూపర్వైజర్లకు జడ్పిహెచ్ఎస్ పెద్దవూర పాఠశాలలో సెన్సెస్ 2027 శిక్షణ కార్యక్రమాన్ని చార్జ్ ఆఫీసర్, ఎమ్మార్వో ఖాసీం ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మొదటి విడుతలో గణన గృహాలు మరియు భవనములను గుర్తించి వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ శిక్షణలో ఏనుమరేటర్ లకు కేటాయించిన ఇన్నిమరేషన్ బ్లాక్ లో ఉన్నటువంటి అన్ని నివాస గృహాలను, భవనాలను నివాసేతర భవనాలను పాఠశాలలు,హాస్పిటల్లో, ప్రార్థన మందిరాలు,ఇండస్ట్రియల్ షెడ్డు లు మొదలుగు అన్నిరకాల భవనాలు వాటిని గుర్తించి క్రమ సంఖ్యలను ఇచ్చి ఆ ఇంటి నిర్మాణం గోడలు పైకప్పు, ఫ్లోర్,బాత్రూం,, గోడలకు, వాడిని మెటీరియల్ మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, ఇంటర్ నెట్ సౌకర్యం, మొదలగు అంశాలు సేకరించి యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ మొత్తం సెన్సెస్ ప్రక్రియ ఆన్లైన్ లో చేయడం జరుగుతుందన్నారు. పెద్దవూర మండలంలో మొత్తం 88 బ్లాక్, 75 మంది ఎన్ని మేటర్లు 12 మంది సూపర్వైజర్లు కేటాయించారు మొదటి విడత ట్రైనింగ్ లో 43 మంది పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీదేవి, మండలం విద్యాధికారి తరి రాములు , ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ఓ సైదా నాయక్, సెన్సెస్ ఫీల్డ్ ట్రైనర్స్ ఇరుమాది పాపిరెడ్డి, మేదరి దేవేందర్, సూపర్వైజర్లు ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు

## పేదలకు ఆర్థిక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



భువనగిరి మండలం కూనూరు గ్రామానికి చెందిన పాశం అండాలు,ముచ్చు మల్లేష్ లు అనారోగ్య పరిస్థితుల తో గతంలో హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. దీనికిగాను స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మల్లేష్ కు అరవై వేలు, ఆండాలుకు పద్నాలుగు వేల చెక్కులు రాగా శనివారం గ్రామ సర్పంచ్ పాశం శివానంద్ ఆధ్వర్యంలో వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఆర్థికంగా భరోసా కల్పించడమే సీఎం రిలీఫ్ ఫండ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుషిగంపల అశోక్, పాశం ఎల్లయ్య, గ్రామపంచాయతీ సెక్రటరీ కవిత, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## హెచ్ పి వి టీకాను సద్వినియోగం చేసుకోవాలి

**హుజూర్ నగర్ రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికలలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ముఖ్యమైన అడుగు పడినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ తెలిపారు. బాలికలు ఆరోగ్యంగా ఉండేందుకు ఈ వ్యాక్సిన్ ఎంతో అవసరమని పేర్కొన్నారు. 18012011 నుండి 3103 2012 మధ్య జన్మించిన ఆడపిల్లలకు తప్పని సరిగా తల్లిదండ్రులు ఈ టీకా వేయించాలని కోరారు. వైద్య సిబ్బంది హెచ్ పి వి వ్యాక్సిన్ యొక్క ప్రాముఖ్యత, దాని ప్రయోజనాలు, టీకా షెడ్యూల్ గురించి మండలంలోని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత టీకా సదుపాయాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మేడి రమణ, లెనిన్, సిహెచ్ఓ పద్మ, సూపర్వైజర్ పద్మ, నర్సింగ్ ఆఫీసర్లు రత్నమేరి, శివ, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, ఏఎన్ఎం కవిత ఆశా కార్యకర్తలు స్వరూప, ముబారక్ ప్రశాంతి, మాలతి ,వినోద పాల్గొన్నారు.

## దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి



**హుజూర్ నగర్ రూరల్ , ఏప్రిల్ 18 , ప్రభాతవార్త:** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవాలయ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని బూరుగడ్డ గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ షేక్ అలీ అన్నారు. ఈ విషయమై ఆలయ ఈవో ఎంపీ లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ బూరుగడ్డ గ్రామంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవాలయానికి పూర్వీకులు స్వామి వారి ధూప ,దీప ,నైవేద్యం నిర్వహణ కొరకు వందల సంవత్సరాల క్రితం 561.17 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది అన్నారు. ఈ భూములను కొంతమంది రైతులు కౌలు చేస్తూ చెల్లిస్తున్న కౌలు తోనే స్వామివారి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇదిలా ఉంటే కొంతమంది వ్యక్తులు ఈ దేవాలయ భూములను గ్రామకంఠం గా మార్చుటకు ప్రయత్నిస్తున్నారని, అలా జరగకుండా దేవాలయ భూములను కాపాడాలని సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సైదులు ,వీరప్రసాద్, శివ ప్రసాద్, వీరయ్య, సత్యనారాయణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు 18 దరఖాస్తులు

**నేరేడుచర్ల ఏప్రియల్ 18 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీ కి నలుగురు కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు 18 మంది అభ్యర్థులు దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిననాగరాజు శనివారం సాయంత్రం తెలిపారు. మున్సిపల్ పరిపాలన పై పరిజ్ఞానం కలిగిన ఇద్దరు కో ఆప్షన్ సభ్యులకు,అల్ప సంఖ్యాక వర్గమునకు చెందిన అభ్యర్థులను నుండి ఇద్దరు మొత్తం నలుగురు అభ్యర్థుల ఎన్నికకోసం ఈనెల 10న నోటిఫికేషన్ విడుదల చేసి 18వ తేదీ సాయంత్రం 5 గంటలకు దరఖాస్తుల స్వీకరణకు చివరి గడువు కాగా మున్సిపల్ పరిపాలన పై ప్రత్యేక పరిజ్ఞానము అనుభవం కలిగిన కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు చింతమళ్ళ సైదులు, షేక్ బాషా,పొనుగోటి శోభ, అలక శ్రవణ్ రెడ్డి, షేక్ హఫీజ్, కొడమగుండ్ల సరిత, కుంకు సులోచన, కుంకు శ్రీనివాసరావు, గుగులోతు విజయ, కాలం సైదులు, కట్టా వెంకట లక్ష్మీ 11 మంది దరఖాస్తులు చేసుకోగా అల్ప సంఖ్యాక వర్గములకు చెందిన అభ్యర్థులు షేక్ ఫరీదా, షేక్ బాషా, షేక్ మొగలాబి, షేక్ ఖాదర్ ఖాన్, చింతలచెరువు ప్రియాంక ,మహమ్మద్ హుస్సేన్, ఈదుల ఎలిజిబెత్ ఏడుగురు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నట్లు వివరించారు. మొత్తం 18 దరఖాస్తులు రాగా వీటిని మూడు రోజుల లో పరిశీలించి చైర్మన్ అనుమతితో ఎన్నిక తేదీని ప్రకటించనున్నట్లు కమిషనర్ వెల్లడించారు

## తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు





మున్సిపాలిటీ పరిధిలో వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీని వాస్ గౌడ్ అన్నారు. హుజూర్ నగర్ మున్సిపాలిటీలో శనివారం మున్సి పల్ కౌన్సిల్ 2వ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ ములో వేసవి కాలం దృష్టిలో ఉంచు కొని త్రాగు నీటి సమస్యలు తలెత్త కుండా ఉండేందుకు మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాతో పాటు ము న్సిపాలిటీ 28 వార్డులలో ఉన్న వీధిదీపముల నిర్వహణ, రాబోయే వానాకాలం ను దృష్టిలో ఉంచుకొని భారీ వర్షాలు కురిసినప్పుడు తీసు కోవాల్సిన జాగ్రత్తల గురించి మురు గునీరు సక్రమంగా వెళ్లేలా కాల్వల లో పూడికలు తీయాలని సిబ్బంది ని ఆయన ఆదేశించారు. పురపా లక సంఘం పరిధి లో పలు అభివృ ద్ధి కార్యక్రమముల కొరకు కౌన్సిల్ ముందు ప్రవేశ పెట్టిన తీర్మానాలను పాలకవర్గ కమిటీ ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశం లో వైస్ ఛైర్మన తన్నీరు మల్లికార్జు న రావు, కమిషనర్ బి.శ్రీనివాస్ వార్డుల కౌన్సిల్ సభ్యులు, వివిధ విభాగముల అధిపతులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై సమరశీల పోరాటాలు

**:పల్లె వెంకటరెడ్డి తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు.**



**మరంపల్లి. ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** దేశంలో,రాష్ట్రంలో ఏఐకేఎస్ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలో జరిగిన సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకునేందుకు చేసిన పోరాటంలో సంఘం పాత్ర కీలకమైందనీ గుర్తుచేశారు. గిట్టుబాటు ధరకు చట్టం చేయాలని, స్వామి నాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని పార్లమెంట్లో,బయట సంఘం తరఫున పోరాటం జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను తిరిగి వివిధ రూపాల్లో తీసుకురావాలని చూస్తుందని వాటన్నింటిని అడ్డుకునేందుకు రైతులంతా ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుబంధు వెంటనే పూర్తిగా విడుదల చేయాలని, రెండు లక్షల రుణమాఫీ చేయాలని, ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం తోపాటు బోనస్ అందించాలని కోరారు. ఈసమావేశంలో రైతు సంగం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల మురళి, గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మాలోత్ నాయక్,భూక్య పాండు నాయక్, రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు జాల తిరుపయ్య, కర్నూరపు వెంకటరెడ్డి, పోలిశెట్టి రాము,ఇరిగెల వెంకటరెడ్డి,చారి, కందుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు వేసవిలో ప్రత్యేక తరగతులు

**గరిడేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**





ఇంటర్మీడియట్లో తప్పిన మరియు ఇంప్రూవ్మెంట్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గడ్డిపల్లి మోడల్ స్కూల్లో ప్రత్యేక వేసవి తరగతులు నిర్వహిస్తున్న ట్లు ప్రిన్సిపాల్ జె.ప్రసన్న కుమారి తెలిపారు.పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసా చారి ఆదేశాల మేరకు ప్రత్యేక తరగతులు 13 ఏప్రిల్ నుండి 12 మే వరకు ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి రోజు సబ్జెక్ట్ వారీగా అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన నిర్వహిస్తూ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్నారని ముఖ్యంగా పరీక్షల్లో ఎదురయ్యే సమస్యలపై దృష్టి సారిస్తూ, మోడల్ పేపర్లు,ప్రత్యేక మార్గదర్శ కంతో విద్యార్థులను సిద్ధం చేస్తున్నామన్నారు.ఈ వేసవి తరగతులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి,మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రోత్సహిస్తున్నాయి అని అన్నారు "తప్పిదం తాత్కాలికమే విజయం శాశ్వతం"అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తు కు బలమైన పునాదిగా నిలుస్తుందని ప్రసన్న కుమారి పేర్కొన్నారు.విద్యార్థినులకు హాస్టల్ వసతి కలదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అత్యధిక మార్కులు సాధించాలని ఆమె కోరారు.

## బాలికల ఆరోగ్యానికి రక్షణ కవచం హెచ్‌పీవీ వ్యాక్సిన్..

### జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా, కోటిరత్నం



**గరిడేపల్లి,ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** బాలికల ఆరోగ్య రక్షణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కోటిరత్నం అన్నారు.శనివారం గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14 సంవత్సరాలు పూర్తై 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలు తప్పనిసరిగా ఈ టీకా తీసుకోవాలని సూచించారు.ఈ వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్ నుంచి రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. హెచ్‌పీవీ టీకా వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని,తల్లిదండ్రులు అపోహలు పెట్టుకోకుండా ముందుకు వచ్చి తమ పిల్లలకు టీకా వేయించాలని కోరారు.ప్రతి శిశువుకూ వ్యాధి నిరోధక టీకాలు 100 శాతం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సోమవారం గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.టీకా వేయించుకునే బాలికలు తల్లిదండ్రులతో కలిసి హాజరు కావాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ నరేష్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తీగల నరసింహ,స్టాఫ్ నర్స్ యశోద,ఎల్‌టిం సురేష్,రేణుక తదితరులు పాల్గొన్నారు.

## కీతావారిగూడెంలో వైభవంగా నవచండీ హోమం

**రామలింగేశ్వర స్వామి సన్నిధిలో భక్తి పారవశ్యం.....**



**గరిడేపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు వర్ధిల్లాలని కోరుతూ కీతావారిగూడెం గ్రామంలోని శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శనివారం నవచండీ హోమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, హోమ గుండం నుండి వెలువడే పవిత్ర ధూమంతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

మూడు రోజుల పాటు లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ గత మూడు రోజులుగా వేద పండితుల చేత చండీ సప్తశతి పారాయణం అత్యంత నిష్ఠతో నిర్వహించబడింది. శనివారం నాటికి తొమ్మిది సార్లు పారాయణం పూర్తి చేసి, శాస్త్రోక్తంగా నవచండీ హోమమును పూర్తి చేశారు. అంతకుముందు ఉదయం వేళలో స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నేత్రపర్వంగా సాగింది. ఈ విశేష హోమ కార్యక్రమాన్ని వీక్షించేందుకు కీతావారిగూడెంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. హోమగుండం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులయ్యారు. భక్తులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాద వితరణ జరిగింది రాష్ట్రం, దేశం సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలనే సంకల్పంతో ఈ హోమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీరామ భద్ర శర్మ, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భోజనం, మిఠాయిలు పుస్తకాల పంపిణీ

**నేరేడుచర్ల ఏప్రిల్ 18 ప్రభాతవార్త** నేరేడుచర్ల లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోమాజీ సర్పంచ్, కొణతం సత్యనారాయణరెడ్డి మనవరాలు దివంగత కన్మంత రెడ్డి దుర్గాశ్రియవాసిని 15వ జయంతి సందర్భంగా శనివారం విద్యార్థులకు మిఠాయిలు,భోజనం కెరీర్ గైడెన్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొణతం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ తన మనవరాలు పేరున ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించడంతోపాటు, పాఠశాలలో మౌలిక సదుపాయాలకల్పనకు సహాయ సహకారాలు అందిస్తానన్నారు ,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

# టీహబ్‌లో నాణ్యమైన రక్త పరీక్షలు

**ఖచ్చితమైన ఫలితాలు అందించాలి.**

**.సూర్యాపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

టీహబ్‌లో నిర్వహించే రక్త పరీక్షలు నాణ్యత ప్రమాణాలతో ఉండి, ఖచ్చితమైన ఫలితాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీహబ్ సేవలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. టీహబ్ ద్వారా నిర్వహించే పరీక్షలపై కచ్చితమైన పర్యవేక్షణ అవసరమని, నివేదికలు ఆలస్యం కాకుండా సమయానుసారం అందజేయాలని సూచించారు. జీజీహెచ్ సూర్యాపేట, ఏరియా ఆసుపత్రి కోదాడ, పీహెచ్‌సీలు నేరేడుచెర్ల, గరిడేపల్లి పరిధిలో సేకరించిన రక్త నమూనాలు అధికంగా తిరస్కరణకు గురవుతున్నాయని పేర్కొంటూ, ఇందుకు గల కారణాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. టీహబ్‌ను ప్రభావవంతంగా నిర్వహించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని



సూచించారు. ప్రస్తుతం ప్రతి రోజు సుమారు 1500 మంది లబ్ధిదారులకు 5500 పైచిలుకు రకాల రక్త పరీక్షల ఫలితాలు టీహబ్ ద్వారా అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డా. పెండెం వెంకట రమణ, డీసీహెచ్ఎస్ వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డా. శ్రీకాంత్ భట్, బయోకెమిస్ట్రీ, పాథాలజీ, మైక్రోబయాలజీ విభాగాధిపతులు డా. పావని, కిరణ్మయి, పద్మావతి, తరుణ్, ప్రోగ్రాం అధికారి డా. జి. ప్రసిద్ధ్, ఆసుపత్రి నిర్వాహకులు డా. మనీషా, డీపీఓ ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# బస్సు ఆగదు ప్రయాణం సాగదు

**.మా గ్రామంలో బస్సులు ఆపండి..**

**జాతీయ రహదారిపైనే ఉన్న ఆగని బస్సులు**

**ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు**



**బీబీనగర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

:ఆర్టీసీ బస్సులో ప్రయాణం సులభం, సురక్షి తం, సౌకర్యవంతం అందుకే ఎప్పుడూ ఆర్టిసి బస్సులోనే ప్రయాణించండి అంటూ ఇటూ ఆర్టీసీ, ప్రభుత్వం ఊకదంపుడు ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఆచరణలోకి వెళితే ఆర్టీసీ ఆర్డినరీ బస్సులు కూడా ప్రయాణికులు ఉన్న బస్సులు ఆపకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంఘటనలు ఎన్నో... హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై గల కొండమడుగు మెట్టు, బీబీనగర్ ఎయిమ్స్, గూడూరు, పగిడిపల్లి, గ్రామాల వద్ద ఆర్డినరీ బస్సులు సహితం ఆపకపోవడంతో నిత్యం ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జాతీయ రహదారిపై గల టోల్ ప్లాజా కు సమీపంలో ఉంటుంది గూడూరు గ్రామం. నిత్యం ఈ గ్రామం నుండి పలు ప్రదేశాలకు ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు రాకపోకలు సాగిస్తారు. కానీ సమయానికి బస్సులు ఆపకపోవడంతో గంటల తరబడి ఎండలో నిలబడి చివరకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇది ఏ ఒక్క రోజు అనుకునే సమస్య కాదు నిత్యం జరుగుతూనే ఉంటుంది. ఇది ఒక గూడూరు సమస్య కాదు. జాతీయ రహదారిపై గల కొండమడుగు, బీబీనగర్ ఎయిమ్స్, పగిడిపల్లి వద్ద ఇదే సమస్య పునరావృతం అవుతున్నది. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారానికి కాలేదని ప్రజలు వాపోతున్నారు. ఇటీవల భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి డిపో మేనేజర్ తో మాట్లాడే సమస్యను వివరించారు. అయినా సమస్య తీరింది లేదు.



**బస్సు ఎక్కేటప్పుడు గూడూరు గ్రామం అని చెప్పగానే బస్సుల్లో నుంచి దించేస్తున్నారు.**

రాత్రి 8 గంటలు అయినా మహిళలు అని చూడకుండా బీబీనగర్ లేదా అనంతారం వద్ద బస్సులు ఆపుతున్నారు. ఒకే రోజు మూడు బస్సులు ఎక్కి గూడూరు గ్రామం చెప్పగానే స్టాప్ లేదని బస్సు నుండి దిగాల్సిన పరిస్థితి ఎదురైంది. అక్కడ నుంచి గ్రామానికి రావడం చాలా కష్టంగా మారింది. గ్రామంలో బస్సులు ఆపేలా ఎమ్మెల్యే వెంటనే చొరవ తీసుకోవాలి అని కోరుతున్నాం.



**బస్సు కోసం గంటల తరబడి వేచి చూస్తున్నాం**

...ప్రతిరోజూ గూడూరు నుండి హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ కు ప్రయాణిస్తుంటాను. మాది రిక్వెస్ట్!! బస్ స్టాప్ కావడంతో బస్సులు ఆపడం లేదు. గంటల తరబడి వేచి ఉండి ఎవరో ఒకరు దయతో బస్సు ఆపితే తప్ప బస్సు ఎక్కే పరిస్థితి లేదు. దీంతో ఆటోలు ఇతర మార్గాల ద్వారా బీబీనగర్‌కు వెళ్లి అక్కడి నుంచి బస్సులు ఎక్కాల్సి వస్తోంది. మాకు రిక్వెస్ట్!! బస్ స్టాప్ కాకుండా పూర్తిస్థాయి బస్ స్టాప్ ఏర్పాటు చేసి బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**వార్త" కథనానికి స్పందన..**

# బాతుల పెంపకం దారు చెర వీడిన బాలుడు

**.బాతుల వ్యాపారి సహా బాలుడి తల్లి దండ్రుల పై కేసు నమోదు ..**



బాలున్ని సంరక్షణ కేంద్రానికి తరలించిన ఐసీడీఎస్ అధికారులు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

కన్న తండ్రే కర్కోటకుడు శీర్షికన శనివారం వార్త పత్రికలో ప్రచురితం అయిన కథనానికి విశేష స్పందన వచ్చింది. విషయం తెలిసిన దామరచర్ల ఐసీడీఎస్ అధికారులు బాలున్ని బాతుల వ్యాపారి నుంచి విడిపించి నల్గొండలోని బాలల సంరక్షణ కేంద్రానికి తరలించారు. వివరాలు ఇలా.... శనివారం వార్త పత్రికలో ప్రచురితమైన కథనం మేరకు దామరచర్ల ఐసీడీఎస్ దిలవర్పూర్ సెక్టార్ అధికారి విజయ బాలాజీ నగర్ తండాకు చేరుకొని బాతుల వ్యాపారి ఆదినారాయణ వద్ద నుంచి బాలున్ని రక్షి ంచారు. ఏపీలోని ప్రకాశం జిల్లా, గూడూరు మండలం సీతారాంపురానికి చెందిన బాతుల వ్యాపారి కట్ట ఆదినారాయణ తన బాతుల మందను కాసేందుకు వినుకొండకు చెందిన కోల శివ, శారద దంపతుల 9ఏండ్ల కుమారుడైన కోల చెన్నయ్యను 36వేల రూపాయలకు కొనుగోలు చేసినట్లు ఐసీడీ ఎస్ అధికారులు విచారణలో గుర్తించారు. బాలల హక్కుల చట్టం ప్రకారం మైనర్ ని పనిలో పెట్టుకోవడమే కాకుండా అక్రమ పద్ధతిలో కొనుగోలు చేసినందుకు ఆదినారాయణతో పాటు బాలుడి తల్లి దండ్రులపై సెక్టార్ అధికారి విజయ వాడపల్లి పోలీసులకు పిర్యాదు చేసింది. సెక్టార్ అధికారి పిర్యాదు మేరకు వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొనగా, వెట్టి చాకిరీ నుంచి బాలుడిని విముక్తి చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. బాలున్ని జిల్లా కేంద్రంలోని బాల సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు ఐసిడిఎస్ అధికారులు తెలిపారు.

# గ్యాస్ లేదని అపోహలు పడవద్దు, ప్రతి ఇంటికి ముందుకు గ్యాస్ సిలిండర్

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



మండలంలో వివిధ గ్రామాల్లో గ్యాస్ లేదని వేరే మాటలు నమ్మొద్దని ప్రతి ఇంటికి గ్యాస్ వచ్చేలా ఇస్తున్నామని గ్యాస్ గోదాం ఎల్పిజి మోత్కూర్ ఇంచార్జి నయాపు తాసిల్దార్ చిప్పలపల్లి యాదగిరి పేర్కొన్నారు. మండలంలో ఏజెన్సీ కింద మోత్కూరు భారత్ గ్యాస్ ఏజెన్సీ ఏజెన్సీ పరిధిలో మొత్తం మోత్కూరు ఆత్మకూరు ఎం, మోటకొండూరు, గుండాల, అడ్డగూడూరు, తిరుమలగిరి, నాగారం, తుంగతుర్తి, అమ్మనబోలు, నరసాపురం, దుప్పెల్లి, గ్రామాలు గృహ అవసరాల కోసం వ్యాపారం కొరకు, హోటల్లు, రెస్టారెంట్లు, మిర్చి బండ్లు, పౌల్ట్రీ ఫార్మ్స్, వినియోగం కొరకు కమర్షియల్ రిజిస్ట్రేషన్ కు 98 కలవని ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరి మాసంలో 48 41 సిలిండర్ డెలివరీ అందరికి అందజేశామని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ ఇరాక్ యుద్ధం జరుగుతుందని అపోహలు వదంతులు వచ్చిన సందర్భంగా మార్చి నెలలో 67 78 సిలిండర్ను డెలివర్ చేసామని ఆయన పేర్కొన్నారు 19 37 సిలిండర్ను డెలివరీ చేయడం జరిగింది కమర్షియల్ సిలిండర్ లను 106 డెలివరీ చేయడం జరిగిందని అన్నారు. ఇంకా గోదాం లో స్టాక్ లో ఉందని పేర్కొన్నారు. ఏప్రిల్ మాసంలో 15 నాటికి 44 34 సిలిండర్లు డెలివరీ చేయడం జరిగిందని అన్నారు. వినియోగదారుడు ద్వారా గ్యాస్ బుడ్డి డెలివరీ చేసుకోవాలని తెలిపారు, ఈ సందర్భంగా శనివారం నాడు గ్యాస్ బండ్ల డెలివరీ బాయ్స్ వినియోగం దారులకు పంపిణీ చేస్తుండగా ఆకస్మికంగా ఆత్మకూరు మండలంలో కూరెళ్ళ గ్రామంలో బండ లక్ష్మి మ్మ ఇంటి దగ్గర సిలిండర్ డెలివరీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గతంలో కన్నా ఇప్పుడు రోజు వాట్సఅప్ ద్వారా డెలివరీ బాయ్ ఫోన్ నెంబర్ పెట్టి రేపు మీ గ్రామానికి బండి బుక్ చేసుకోవచ్చని సివిల్ సప్లై తెలిపారు. ఈ సందర్భంలో మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య, అశోకు, పాల్గొన్నారు వినియోగదారులు ఇలాంటి అపోహలు నమ్మకుండా సిలిండర్లు ఈ నెంబరు 9281 42 36 23 ఫోన్ చేసి సిలిండర్ కోసం ఫోన్ చేసి తీసుకోవాలని కోరారు

# తెలంగాణ వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న సంక్షోభంపై సమర శంఖం



రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్

**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్18, ప్రభాతవార్త**

:పట్టణం కేంద్రంలోని అమరవీరుల భవన్ లో జరిగిన రైతు సంఘం పోచంపల్లి మండల 6 వ మహాసభ గూడూరు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో హాజరైన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరు బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ.... తెలంగాణ వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభంపై సమర శంఖం పూరించడానికి, రైతాంగ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ రైతు సంఘం పోరాడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని, ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు, పాలకుల నిరక్ష ్యల్ల మరోవైపు, రైతన్నలనుఅప్పుల ఊపులోకి నెడుతున్నాయని, ఈ నేపథ్యంలో గడిచిన మూడేళ్లలో జరిగిన రైతాంగ పోరాటాలను సమీక్షి ంచుకొని, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 3 వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఏప్రిల్ 23, 24, 25 తేదీల్లో మూడు రోజులపాటు జరిగే ఈ మహాసభలకు ఆల్ ఇండియా కిసాన్ సభ అధ్యక్షులు అశోక్ ధావలె, అఖిలభారత ప్రధాన కార్యదర్శి విజు కృష్ణన్ తో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి రైతు ఉద్యమ నాయకులు పాల్గొని సమగ్రంగా చర్చ చర్చించి భవిష్యత్తు కర్తగాలని రూపొందించుకునే ఈ మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగాపోచంపల్లి మండల రైతు సంఘం నూతన అధ్యక్షులుగా పగిళ్ల లింగారెడ్డి, ఉపాధ్యక్షులుగా కూసుకుంట్ల జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గూడూరు బుచ్చిరెడ్డి , సహాయ కార్యదర్శిగా కోట జనార్దన్ రెడ్డి, బాత్క బిక్షపతి, కమిటీ సభ్యులుగా వాకిటి ఆనందరెడ్డి సామ దయాకర్ రెడ్డి, కానుగు నరసింహ, బోయపల్లి పుష్పలత, అమృత, కల్యాకరి బిక్షపతి వాకిటి పద్మా రెడ్డి, పి. హర్షవర్ధన్ తదితరులుపాల్గొన్నారు

## భక్తులను ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కార్యక్రమాలు




**యాదగిరిగుట్ట ఏప్రిల్ 18 (ప్రభాతవార్త):**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవస్థానం లో ప్రతి శనివారం భక్తుల ఆహ్లాద కోసం దేవస్థానం అధికారులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాద్ కు చెందిన లలితా ఫౌండేషన్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ వారిచే చేయబడిన కుచిపూడి నృత్య ప్రదర్శన భక్తులు ఎంతో ఆకట్టుకుంది ఈ ప్రదర్శన సుమారు గంట పాటు నిర్వహించారు.

## అమ్మవారికి ఘనంగా విశేష పూజలు




**యాదగిరిగుట్ట ఏప్రిల్ 18 (ప్రభాతవార్త ):**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థా నంలో శని వారం పురస్కరించుకొని స్వామీ అమ్మవార్ల కు విశేష కళ్యాణాలను, సేవలను, పూజలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు పంచ సూక్తాలతో ఆలయ అర్చకులు చదివే వేదమంత్రాలతో స్వామి అమ్మవార్లకు అభిషేకాన్ని పంచామృ తాలతో నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మ వాళ్లకు పట్టు వస్త్రాలను ధరింపజేశారు. అనంతరం స్వామివారికి వివిధ రకాల పుష్ప మాలికల తో శోభాయమా నంగా అలం కారం చేశారు. స్వామి అమ్మవాలను ప్రత్యేక పీఠంపై అతీష్టింపజేసి మంగళ వాయిద్యాలతో భాజా భజంతులతో ఆలయ తిరుమల వీధులలో ఆలయ అర్చకులు చదివి పేద మంత్రాలు సహితంగా సుమారు గంటపాటు ఊరేగింపును నిర్వహించారు. భక్తులకు దర్శన భాగ్యాన్ని ప్రసాదించారు. అనంత రం భక్తులకు తీర్థప్రసాదాలను వినియోగించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో భవాని శంకర్ డిఇఓ నవీన్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు సురేంద్ర చార్యులు మాధవాచార్యులు శ్రీధరాచార్యులు వజ్జల లక్ష్మణాచార్యులు అధికారులు సురేందర్ రెడ్డి సీతారామాచార్యులు అర్జున్ చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి...



**చండూరు, ఏప్రిల్18, ప్రభాతవార్త:**
గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు సూచించారు. శనివారం చండూరు మున్సిపాలిటీలో గల అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీడీపీఓ వెంకటమ్మ మాట్లాడుతూ పోషక విలువలు గల ఆహార పదార్థాలు ఏ విధంగా తీసుకోవాలని వివరించారు. తక్కువ ఖర్చుతోనే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవచ్చునని అన్నారు. గర్భిణీలు, బాలింతలు మూడు నుంచి ఆరు నెలలోపు చిన్నారులు తప్పక పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా పోషణ మాసం ప్రాముఖ్యత తెలియజేస్తూ ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పు ధాన్యాలు, గుడ్లు వంటివిఎక్కువగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ యాదమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, బుషిపాక వాసు, కటికం రమేష్, కొండ్రెడ్డి మధు, కలిమికొండ పారిజాత జనార్ధన్, కోఆప్షన్ సభ్యులు, అంగన్వాడి టీచర్లు సునీత, కేదారి, జగదీశ్వరి, సత్తమ్మ, కలమ్మ, విజయనిర్మల, సునీత, అంగన్వాడీ ఆయాలు సంధ్య, మంగమ్మ, మెహబూబి, ఆశా వర్కర్లు జ్యోతి, సంతోష, తరుణి, వేదవతి, రాధ, దుర్గా, వి బికేలు, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా ప్రధాన కార్యదర్శిగా మంచాల రఘు



**రాజపేట, ఏప్రిల్ 18 ప్రభాతవా**
రాజాపేట మండల కేంద్రానికి చెందిన మంచాల రఘు హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ట్రస్మా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ ఆబిడ్స్ లోని సుజాత హై స్కూల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎన్నికల అధికారి ఎస్. శ్రీనివాస్ రెడ్డి పరిశీలకులు, అధ్యక్షులు అయిన ఎస్. మధుసూదన్ సమక్షంలో ఎన్నిక జరిగింది. 16వ తేదీ ఏప్రిల్ 2028 వరకు పదవి కాలం రెండు సంవత్సరాలు పాటు ఉంటుందని వివరించి ధ్రువీకరణ పత్రము శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా మంచాల రఘును అభినందించారు. తనకిచ్చిన బాధ్యతను నెరవేరుస్తూ పదవికి మరింత వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తూ ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు చెప్పారు.

## ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు త్వరగా పని చేసుకోవాలి

**తుర్కపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు త్వరగా పనికి వచ్చేలా చూసుకోవాలని డి ఆర్ డి ఓ నాగిరెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ఉపాధి హామీ పని ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో కూలీలకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారా అని లేదా కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకే పనులను పూర్తి చేసుకొని ఇంటికి వెళ్లాలని అన్నారు. కూలీలు ప్రతిరోజు తమ వెంట రెండు లీటర్ల త్రాగునీరును తెచ్చుకోవాలని అన్నారు. ఎండల దృశ్య ప్రాణాలను కాపాడుకొని పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శైలజ, ఫీల్డ్ అసిస్టెంట్ చాంద్ పాషా, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన వి ద్య



**మోటకొండూర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అంది స్తున్నారని మాటూర్ సర్పంచ్ జన్నె సిద్దులు అన్నా రు. ఆయన శనివారం మాటూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఏర్పాటు చేసిన బడి బాట కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్ల లకుయూనిఫాం, మధ్యాహ్న భోజనం లాంటి పథ కాలు ప్రభుత్వం అంది స్తుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలోనే చది వించాలని ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత విద్యావంతులు అను భవజ్ఞులైన ఉపాధ్యా యులు ఉంటారని మాటూర్ ఉన్నత పాఠ శాల ఉపాధ్యాయ బృందం చాలాచురు కుగా ఉండి విద్యార్థు లకు చక్కని విద్యను అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, గత సంవత్సరం కూడా ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యా ర్థులు విద్యార్థులు మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభకనబరచారని తెలిపారు ఇంతమంచి నాణ్య మైన విద్యను అంది స్తున్న ప్రభుత్వ పాఠ శాలలోనే పిల్లలను చేర్పించాల్సింది గా ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వీరవెల్లి శ్రీకాంత్ రెడ్డి, ఉపా ధ్యాయులు లోకేష్ కుమార్, నరేందర్, గోవర్ధన్, శ్రీదేవి, వరలక్ష్మి, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గురుకుల పాఠశా లకు ఎంపిక

**మోటకొండూర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త;**
మండలంలోని అమ్మ నబోలు ప్రాథమిక పాఠ శాలలో చదువుతున్న విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచి పాఠశాల నుంచి మొత్తం 8 మంది విద్యా ర్థులు గురుకుల ప్రవేశ పరీక్ష రాయగా 7గురు విద్యార్థులు అక్షిత, దివ్య, భార్గవి, పార్థు, మణితేజ్, హేమంత్, జయప్రకాశ్ లు సీట్లు సాదించారు. పాఠశాలలో అందిస్తున్న నాణ్య మైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయా లుపోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, నియమి తపున రావృత తరగ తులు, విద్యార్థుల పై వ్యక్తిగత శ్రద్ధ వంటి అంశాలు ఈ ఫలితా లకు బలంగా దోహద పడ్డాయని ప్రధానోపా ధ్యాయులు కే సోమ య్య తెలిపారు. ఈ సందర్భంగా ఎ ఎ పి సి చైర్ పర్సన్ బీస భార్గవి, గ్రామ సర్పంచ్ మామిడాల నర్సమ్మ మల్లయ్య, ఉప సర్పంచ్ కోల క్రిష్ణ, దాతలు బీస కృష్ణం రాజు, నల్లమాస విశ్వనాథం, శీల బాలకృష్ణ అలాగే ఉపాధ్యాయులు పరమేశ్వర్, అనూరాధ, అంగన్వాడీ టీచర్లు సిద్ధమ్మ, భాగ్యలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రు లు పాల్గొని విద్యా ర్థులను అభినం దించారు.

# కూలీలను ఆకర్షించలేకపోతున్న ఉపాధి హామీ

**నల్లబెల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**
పనుల కోసం కూలీలు వలస వెళ్లకుండా స్థానికంగా ఉండే దగ్గరే పనులను కల్పించేందుకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం కల్పించింది. చెరువుల పూడికతీతలు, మొక్కలు నాటే కార్యక్రమం, రహదారుల వెంబడి మొలుస్తున్న పిచ్చి మొక్కల తొలగింపు. వర్షపు నీరు భూమిలో ఎనికెందుకు రహదారులకు ఇరువైపులా కందకాలు తవ్వడం లాంటి మరె



న్నో కార్యక్రమాలకు వ్యవసాయ పనులు లేని సమయంలో పనులు కల్పించింది. జాబు కార్డు ను అందించి 100 రోజుల పని హామీ పేరుతో ఈ పనులు ముందుకు సాగినప్పటికీ ప్రస్తుతం ఈ పనులపై కూలీలు ఆసక్తి చూపకపోవడం పట్ల మండల అభివృద్ధి అధికారి ,పంచాయతీ అధికారులు ఉపాధి హామీ ఏపీవో, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మండలం




లోని అన్ని గ్రామాల తో స ్ లి ఎ 6,869 జాబుకార్డులు ఉండగా ఉపాధి కూలీలు 10,215 మంది ఉన్నారు. ఉపాధి హామీ పనికి వచ్చే వాళ్ళు మాత్రం కేవలం 868 మంది కూలీలు మాత్రమే ఉపాధి హామీ పనిచేస్తున్నారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో అన్ని సౌకర్యాలతో కూడిన సదుపాయాలు ఉన్నప్పటికీ కూలీలు ఈ పనులపై ఆసక్తి చూపకపోవడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వ్యక్తి ఉపాధి హామీ కూలి పని చేస్తే రోజుకు ( సుమారు నాలుగు గంటలు ) రూ. 307/ కూలీ డబ్బులు ప్రభుత్వం చెల్లిస్తుం దని అధికారులు అవగాహన కల్పిస్తున్నా కూలీ లు సద్వినియోగప రచుకోవడం లేదని ఉపాధిహామీ ఏపీవో వెంకట్ నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. . ఉపాధి హామీ పనులకు అవకాశాలు సమృద్ధిగా ఉన్న వలస వెళ్లి పనులు చేసుకుంటున్నారే తప్ప కూలీలు స్థానికంగా ఉండే ఉపాధి హామీ పనులకు రావడం లేదు.

**-ఉపాధి హామీ పనులను సద్వినియోగపరుచుకోవాలి....**
కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంతో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని ప్రతి జాబు కార్డు ఉన్న రైతు సద్వినియోగపరచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని మండల ఇన్చార్జి ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు. మండల పంచాయతీ అధికారి పసరగొండ రవి కూలీలను కోరారు. . పారదర్శకంగా ఉపాధి హామీ పనులు జరుగుతాయని ఇందులో ఆన్లైన్ ఫీల్డ్ ఫోటో సిబ్బంది ఏర్పాటు చేసి ఉదయం 6 గంటల నుండి 10 గంటల లోపు ఈ పనులు చేసుకోవచ్చున్నారు. మండలంలోని 29 గ్రామ సర్పంచులు కార్యదర్శులు ఉపాధి హామీ పనులపై కూలీలకు, అవగాహన కల్పించి జిల్లాలోనే ఉపాధి హామీ పథకంలో నల్లబెల్లి మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలని మండల అధికారులు సిబ్బందిని కోరారు. వ్యవసాయ పనులు లేని సమయంలో జాతీయ ఉపాధి హామీ పనులను సద్వినియోగపరచుకుంటే కూలీలకు ఆర్థిక చేయూత, వలసలు తగ్గి ఉన్నచోటే పనికి తగ్గ వేతనం అందుతుందని పలువురు నిపుణులు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.